ఈనాడు మంచిర్యాల
సోమవారం 28 ఆగస్టు 2017
16 పేజీలు

అంగన్‌వాడీల్లో అర్ధాకలి



ఇక్కడ భోజనం చేస్తున్న చిన్నారులు దండేపల్లి మండలం ధర్మరావు పేట అంగన్‌వాడీ కేంద్రానికి చెందినవారు. మధ్యాహ్న భోజనానికి దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండడంతో చిన్నారులకు ముద్ద దిగడం లేదు. సగం సగం తింటూ అర్ధాకలితోనే ఉంటున్నారు. గర్భిణులు, బాలింతలకు ఇక్కడే భోజనం వండినా తినడానికి ఇష్టపడటం లేదు. ఒక్కరిద్దరు గర్భిణులు మాత్రమే పిల్లలతో కలిసి భోజనం చేస్తున్నారు.

పాఠశాలల్లో కడుపు నిండా

దండేపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు వీరంతా. ఈ పాఠశాలలో 630 మంది వరకు చదువుకుంటున్నారు. పాఠశాలలకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తుండటంతో వీరంతా ఏ ఇబ్బంది లేకుండా కడుపు నిండా భోజనం చేస్తున్నారు



ముద్ద దిగదు... కడుపు నిండదు

- అంగన్‌వాడీ కేంద్రాల్లో దొడ్డు బియ్యం
- అర్ధాకలితోనే చిన్నారులు
- మధ్యాహ్నం భోజనం చేయడానికి గర్భిణులు, బాలింతల నిరాసక్తత

దండేపల్లి, న్యూస్‌టుడే

ఆరేళ్లలోపు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాలకు సన్నద్ధం చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వం 'సంపూర్ణ భోజనం' పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఒకపూట పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజనాన్ని కేంద్రాల్లోనే వండి పెట్టాలి. గ్రామాల్లో ఉన్న బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించేందుకు చిన్నారులతో పాటు వీరికీ మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నారు. దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండటంతో చిన్నారులకు ముద్ద దిగడం లేదు. అర్ధాకలితోనే ఉండాల్సి వస్తోంది. గర్భిణులు, బాలింతలు సైతం భోజనం చేయడానికి ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో అమలుచేస్తున్నట్లు సన్న బియ్యం భోజనం అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ అందించాల్సిన అవసరంపై 'న్యూస్‌టుడే' కథనం..

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి రోజు పిల్లలతో పాటు బాలింతలు, గర్భిణులకు గుడ్డుతో పాటు కూరగాయలు, పప్పులతో భోజనం వండి పెడతారు. ప్రతి రోజు కోడి గుడ్డు ఇస్తుండగా మిగతా రోజుల్లో ఆహారపట్టిక ప్రకారం సాంబారు, కూరగాయలు వండి పెడతారు. ఇందుకు అవసరమైన బియ్యంతో పాటు పప్పులు, కోడి గుడ్లు, నూనె.. ఏజెన్సీల ద్వారా ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. ఇవన్నీ బాగానే ఉన్నా దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండటంతో పథకం నీరుగారుతోంది. చిన్నారులు దొడ్డు బియ్యంతో వండిన భోజనం తినడానికి ఇబ్బంది పడుతున్నారు. కడుపు నిండా తినడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలింతలు, గర్భిణులు కూడా దొడ్డు బియ్యం భోజనం చేయడానికి ఇష్టపడటం లేదు. సగం మంది కూడా భోజనం కోసం కేంద్రానికి రావడం లేదు. వచ్చినవారు కడుపు నిండా తినడం మిగతా 7లో..



అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న దొడ్డు రకం బియ్యం



దొడ్డు బియ్యంతో వండిన అన్నం ఇలా..

అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు

ప్రభుత్వమే పప్పు, నూనె, కోడి గుడ్లు సరఫరా చేస్తోంది. కూరగాయలు, ఇతర అవసరాలకు రోజుకు ఒక్కో చిన్నారికి రూ.90 పైసలు, బాలింతలు, గర్భిణులకు రూ.2 అందజేస్తోంది. చిన్నారులకు 75 గ్రాములు, బాలింతలు, గర్భిణులకు 150 గ్రా. అందజేస్తారు)

	సంఖ్య	ఒక్కరోజుకు వినియోగించే బియ్యం (క్వింటాళ్లలో)	వంట నిర్వహణ ఖర్చు (రూపాయలలో)
అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య	969	--------	-------
గర్భిణులు	6042	960.300	12,084.00
బాలింతలు	4803	720.450	9,606.00
చిన్నారులు	15343	1150.725	13808.70
మొత్తం బియ్యం		2831.475	35,498.70



'గుర్తింపు' పాట్లు

కార్మిక ఎన్నికల ప్రచారానికి హేమాహేమీలు

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే

సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్న ప్రధాన కార్మిక సంఘాలు వాటి మాతృ పార్టీలను ప్రచార రంగంలో దింపనున్నాయి. తమ అనుబంధ కార్మిక సంఘాలను గెలిపించుకోవడం ద్వారా 2019లో జరగనున్న ఎన్నికల్లో కార్మిక కుటుంబాల ఓట్లు పొందవచ్చనే ఉద్దేశంతో రాజకీయ పార్టీల నేతలు సింగరేణిపై దృష్టి సారించనున్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

ప్రతిసారీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రచారానికి రాజకీయ పార్టీలకు చెందిన రాష్ట్రస్థాయి నాయకులు సింగరేణి ఎన్నికల్లో ప్రచారం చేయడం ఆనవాయితీ. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐదు దఫాలు ఎన్నికలు జరగ్గా, ప్రత్యేక రాష్ట్రంలో ఇవే తొలి ఎన్నికలు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన గత ఎన్నికల ప్రచారానికి పీసీసీ అధ్యక్షుడి హోదాలో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రచారం చేశారు. 2007లో ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ పార్టీ నేతగా గోలేటి నుంచి రోడ్‌షో నిర్వహించారు. అప్పట్లో హరీశ్‌రావు, పద్మాదేవేందర్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి గనులపై ప్రచారం చేసి మిగతా 7లో..

నిమజ్జన దారిలో విఘ్నాలు!

- గుంతలు పడిన రహదారులతో గణపతి శోభాయాత్రకు కష్టాలు
- ముందస్తు మరమ్మతులతో శాశ్వత ప్రయోజనాలు



మంచిర్యాలలోని బైపాస్‌రోడ్డులో రహదారిపై గుంతలు

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే:

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాలను నిమజ్జనం కోసం గోదావరి నదిలోకి శోభాయాత్రగా తీసుకెళ్లే రహదారులు గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉన్నాయి. గుంతలు పడిన రహదారులు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలతో నిమజ్జనానికి ఆటంకంగా మారింది. పురపాలక అధికారులు ఒక రోజు ముందు ఆర్భాటంగా తాత్కాలిక మరమ్మతులు చేసి కాకిలెక్కలు చూపిస్తూ సగం నిధులు మెక్కేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నిమజ్జనానికి ముందే శాశ్వత మరమ్మతులు చేస్తే ప్రజలకూ ఉపయోగపడతాయి. వారం రోజుల తర్వాత జరిగే నిమజ్జనం కోసం ఇప్పటి నుంచే శాశ్వత మరమ్మతులు చేయించాల్సిన అవసరంపై 'న్యూస్‌టుడే' కథనం..

పారిశ్రామిక ప్రాంతాలకు ప్రధాన కేంద్రమైన మంచిర్యాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. పట్టణంలో వాడవాడలా విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. ఏటా 200 పైగా భారీ విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. హైదరాబాద్‌లో వినాయకుడి నిమజ్జం చేసిన రోజునే మంచిర్యాలలోనూ నిర్వహిస్తారు. ఆ రోజు గణపతి విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో అందంగా అలంకరించి శోభాయాత్రగా గోదావరినదికి తీసుకెళ్తారు. పురపాలక అధికారులు ప్రత్యేక నిధులు కేటాయించి నిమజ్జనానికి రెండు రోజుల ముందు రహదారులకు తాత్కాలిక మరమ్మతులు, అడ్డుగా ఉన్న చెట్ల మిగతా 7లో..



మంచిర్యాల జిల్లాకేంద్రంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జనం చేస్తారు. ఈ విగ్రహాలను శోభాయాత్రగా తీసుకెళ్లే రహదారిపై కాలేజీ చౌరస్తా వద్ద డివైడర్లు నిర్మించారు. అక్కడ వాహనాలు వెళ్లే విధంగా వాటిని తొలగించాలి.



ఈ క్రీడా గురువు.. సేవాతత్పరుడు

జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేసిన రామ్మోహన్‌రావు ✦ ఎక్కడ ఆపద ఉన్నా స్పందిస్తారు



క్రీడాకారులకు మెలకువలు ఇస్తున్న రామ్మోహన్‌రావు

కోటపల్లి, న్యూస్‌టుడే

ఒక్కో మెట్టు ఎక్కుతూ తన జీవిత లక్ష్యాన్ని చేరుకున్నప్పుడు ఆ వ్యక్తి పొందే ఆనందం, అనుభూతి మాటల్లో చెప్పలేనిది. అదే లక్ష్యాన్ని పదిమందికి పంచి వారిని తన కంటే ఉన్నతులుగా చూడాలనే తపన ఉండటం వర్ణించలేనిది. తాను ఎంచుకున్న రంగంలోనే అంచెలంచెలుగా ఎదిగి.. అదే రంగంలో రాణించాలనుకునే ఔత్సాహికులకు తానున్నాంటూ భుజం తడుతున్నారు ఈ వ్యాయామ ఉపాధ్యాయుడు. వృత్తిరీత్యా ఎక్కడ ఉంటేనేం.. ఉన్నచోట పదిమందికి తనవంతు చేయూత అందించినప్పుడే ఆనందమంటూ తన సేవాఔదార్యంతో ముందుకు సాగుతున్నారు. మహారాష్ట్రలోకి సరిహద్దులోని మారుమూల కోటపల్లిలో వచ్చే నెలలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టిన వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్మోహన్ రావు గురించి 'న్యూస్‌టుడే' కథనం.

మేటి క్రీడాకారులను తయారుచేసిన ఫలితానికి తనకంటూ గుర్తింపు వచ్చినా అంతటితో ఆగలేదు వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్మోహన్‌రావు. ప్రతిభగల క్రీడాకారులు ఎక్కడున్నా సరే వారిని వెలుగులోకి తీసుకురావడమే ధ్యేయందగా ఎంతో ఓర్పు.. నేర్పుతో చేపడుతున్న ఆయన సేవలు మారుమూల ప్రాంతంలో అనేకమంది క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తున్నాయి. ఎలాంటి వసతులు లేకున్నా క్రీడల్లో రాణించాలనే సత్తా ఉన్న ఇక్కడి గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి మట్టిలో మణిక్యాలుగా తీర్చిదిద్దుతున్నారు. తనశిక్షణలో మెలకువలు పొందిన గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాల పంట పండిస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.



ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకుంటూ..

☛ బేల ఉన్నత పాఠశాల నుంచి 2015 జూన్‌లో కోటపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా బదిలీపై వచ్చిన ఆయన వచ్చిరాగానే ఇక్కడి క్రీడాకారుల్లో దాగి ఉన్నప్రతిభకు పదును పెట్టారు. ఇదే సంవత్సరం సెప్టెంబరులో ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో అప్పటి ఉమ్మడి జిల్లాస్థాయి అండర్ 17 క్రికెట్ విభాగంలో ఎంపిక పోటీలను నిర్వహించారు. ఇక్కడి నుంచే జిల్లా జట్టును ఎంపికచేసి మెదక్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు పంపించారు. 60 సంవత్సరాల స్కూల్‌గేమ్స్ చరిత్రలో ఆదిలాబాద్ జట్టు మొదటిసారిగా, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది..

☛ ఇదే స్ఫూర్తితో మరోసారి కోటపల్లి మైదానంలో 2016 నవంబరులో అండర్ 14 బాలబాలికల విభాగంలో నిర్వహించిన వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు నేతృత్వం వహించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో బాలుర విభాగం మొదటి స్థానం కైవసం చేసుకోవడంతో జట్టు కోటపల్లి పేరును రాష్ట్రస్థాయిలో వినిపించేలా చేసి ప్రశంసలు అందుకున్నారు. మారుమూల మండలంలో తన సహచరులతో కలిసి రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయడంలో సఫలీకృతుడైన రామ్మోహన్ రావు.. మంత్రులు జోగురామన్న, ఇంద్రకరణ్ రెడ్డిలతో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచి అభినందనలు అందుకున్నారు.

☛ ఆయన శిక్షణలో మెలకువలు పొందిన ఇక్కడి క్రీడాకారులు అజ్మీరా రాజేష్, టి.రాజేందర్ సింగ్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పతకాలు సాధించారు. నాయిని ప్రభాకర్, అజ్మీరా సంతోష్ జాతీయస్థాయి క్రీడాకారులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. దీపాయిగూడ, బేల, కోటపల్లి పాఠశాలలకు చెందిన అనేక మంది క్రీడాకారులు అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ విభాగాల్లో జాతీయ, రాష్ట్ర స్థాయి పథకాలు సాధించిన వారిలో ఉన్నారు.

☛ వచ్చే నెలలో జిల్లా, ఉమ్మడి జిల్లా స్థాయిలో అండర్ 17 వాలీబాల్ పోటీలు ఇదే మైదానంలో జరగనున్న నేపథ్యంలో ఇక్కడి క్రీడాకారులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

సామాజిక సేవలోనూ..

క్రీడాకారులను తన శిక్షణతో నైపుణ్యం పెంపొందించడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో సైతం ముందున్నారు. దీపాయిగూడలో విధులు నిర్వర్తించిన సమయంలో రవికిరణ్ అనే విద్యార్థికి గుండెశస్త్రచికిత్సల నిమిత్తం అక్కడి ప్రజాప్రతినిధుల సహకారంతో రూ.1.5 లక్షలను పోగుచేసి వైద్యానికి అందించారు. కోటపల్లిలో పదో తరగతి చదువుతూ ఎస్సాయి గ్రామానికి చెందిన జుమ్మిడి శేఖర్ అనారోగ్యంతో మృతిచెందగా తోటి ఉపాధ్యాయులు, మిత్రులతో కలిసి పోగుచేసిన రూ.17 వేలను విద్యార్థి కుటుంబానికి అందించి బాసటగా నిలిచారు. మరోవైపు శంకరాపూర్ బస్టాప్ వద్ద ఎలాంటి నీడవసతి లేకపోవడంతో ప్రయాణికులు ఎండలో ఇబ్బందులు పడుతుండటం చూసి చలించిన ఆయన స్థానిక గ్రామస్థులు, యువకుల సహకారంతో తాత్కాలిక బస్‌షెల్టర్ నిర్మించారు. మొక్కల పెంపకం, సాంస్కృతిక కార్యక్రమాలు, అత్యవసర సమయాల్లో రక్తదానం చేయడంలో ముందుంటారు. ప్రభుత్వం పాఠశాలల్లో క్రీడల బలోపేతానికి వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడంతో పాటు క్రీడావసతులు కల్పిస్తే అనేక మంది ప్రతిభగల క్రీడాకారులు వెలుగులోకి వస్తారని చెబుతున్నారు రామ్మోహన్ రావు.



కోటపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో క్రీడాకారులు

ఆయన ప్రోత్సాహంతోనే వెలుగులోకి



రాజేందర్ సింగ్, జాతీయస్థాయి క్రీడాకారుడు

పిన్నారం గ్రామానికి చెందిన నేను కోటపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్నాను. నాలోని ప్రతిభను గుర్తించిన మా వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్మోహన్‌రావు వెన్నుతట్టి ప్రోత్సహించడంతోనే అండర్ 16 వాలీబాల్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిపోటీల్లో రాణించేలా చేసింది. అదే స్ఫూర్తితో ప్రతిభ కనబర్చి చెన్నైలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ఆడి కంచు పతకం సాధించడం నాజీవితంలో మరువలేనిది.

ఊహించలేదు



నాయిని ప్రభాకర్, జాతీయ స్థాయి క్రీడాకారుడు

బలం, బలహీనతలను గుర్తించి నీలో అద్భుతమైన ప్రతిభ దాగిఉందంటూ మావ్యాయామ ఉపాధ్యాయుడు రామ్మోహన్ రావు తట్టిలేపిన ధైర్యమే నన్ను జాతీయస్థాయి క్రీడాకారుడిగా తీర్చిదిద్దింది. ఆయన అందించిన మెలకువలతో వివిధ ప్రాంతాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నెగ్గాను. అండర్ 14 వాలీబాల్ విభాగంలో మారుమూల కోటపల్లి మండలం నుంచి రాష్ట్రస్థాయి జట్టుసభ్యునిగా మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను.

రైలు కింద పడి వ్యక్తి మృతి

మంచిర్యాలనేరవిభాగం: పట్టణంలోని రైల్వే అండర్‌బ్రిడ్జి సమీపంలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో ఒకరు మృత్యువాతపడినట్లు జీఆర్పీ ఎస్సై జితేందర్‌రెడ్డి తెలిపారు. భీమిని మండలం వడాల గ్రామానికి చెందిన రడం నరేష్‌గౌడ్ (30) అనే వ్యక్తి కొంతకాలం కిందట పని నిమిత్తం మంచిర్యాల పట్టణానికి వలసవచ్చి స్థానిక అశోక్‌రోడ్డులో నివాసం ఉంటున్నాడు. స్థానిక మార్కెట్‌లో కూలిగా పనిచేస్తున్న నరేష్‌గౌడ్ శనివారం పని ముగిసిన అనంతరం ఇంటికి వస్తున్న క్రమంలో రైలుపట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టింది. ప్రమాదంలో నరేష్ తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య సరితారాణి, బాబు, పాప ఉన్నారు.

ఏటీఎంలో చోరీకి విఫలయత్నం

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏసీసీలో శనివారం అర్ధరాత్రి ఓ ప్రైవేటు బ్యాంకుకు చెందిన ఏటీఎంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి ప్రయత్నించారు. ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేయగా పెద్దపెద్ద శబ్దాలు రావటంతో స్థానికులు అరుపులు వేయటంతో దొంగలు పరారయ్యారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్సై అశోక్ ఆదివారం ఉదయం ఏటీఎం కేంద్రాన్ని పరిశీలించారు. రాత్రిపూట పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారని, వారే చోరీకి యత్నించినట్లుగా అనుమానిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. చోరీలో ఏలాంటి డబ్బులు దొంగతనం జరగలేదని ఆయన పేర్కొన్నారు.



ధ్వంసమైన ఏటీఎంను పరిశీలిస్తున్న ఎస్సై అశోక్

29న ఈత ఎంపిక పోటీలు

ఏసీసీ: ఈనెల 29న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికలకు స్విమ్మింగ్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి రేని రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరుగుతాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్‌కార్డ్‌తో తగిన గుర్తింపు పత్రాలతో ఉదయం 10 గంటలకు అదిలాబాద్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జక్కుల శ్రీనివాస్‌కు రిపోర్ట్ చేయాలన్నారు. పూర్తి వివరాలకు ఈ చరవాణి(9440765485, 9030804811)లను సంప్రదించాలని కోరారు.



స్వప్న మృతదేహం



అదితి (దాచిన చిత్రం)

తల్లీకూతుళ్ల ఆత్మహత్య

మహిళ మృతదేహం లభ్యం ✷ కూతురు గల్లంతు

జైనథ్, న్యూస్‌టుడే: ఓ తల్లి తన మూడేళ్ల కూతురితో కలిసి జైనథ్ మండలం డొల్లార సమీపంలో వంతెనపై నుంచి పెన్‌గంగ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడటం జిల్లాలో కలకలం రేపింది. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై పుల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో అమరేశ్వర్ అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వినాయక చవితి పండగకు మంచిర్యాల నుంచి ఆదిలాబాద్ పట్టణంలో దోబీ కాలనీలో ఉన్న సొంతింటికి భార్యా పిల్లలతో వచ్చారు. తిరిగి మంచిర్యాల వెళ్లే క్రమంలో గొట్టుముక్కుల స్వప్న (43) తన కూతురు ఆదితి(3)తో కలిసి ఇంట్లో నుంచి ఆటోలో పెన్‌గంగ నదివైపు బయలుదేరింది. మండలంలోని డొల్లార సమీపంలో ఉన్న పెన్‌గంగ వంతెన వద్దకు చేరుకున్న ఆమె ముందుగా కూతురు ఆదితిని నదిలోకి పారేసింది. తర్వాత ఆమె దూకి అఘాయిత్యానికి పాల్పడింది. పెన్‌గంగ నదిలో అర గంటకు పైగా కొట్టుమిట్టాడింది. ఈత వచ్చిన వారు లేక పోవడంతో నీటిలోనే తుది శ్వాస విడిచింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు స్వప్న మృతదేహాన్ని బయటకు తీశారు. గాలింపు చర్యలు చేపట్టారు. కూతురు ఆదితి ఆచూకీ లభ్యం కాలేదు. కుటుంబ కలహాలతోనే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లుగా బంధువులు.. కొన్ని రోజులుగా మతిస్థిమితం లేక వ్యవహరిస్తోందని కుటుంబసభ్యులు వాపోతుండటం చర్చనీయాంశంగా మారింది. శవాన్ని రిమ్స్ ఆసుపత్రికి తరలించామని, ఆమె మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుల్లయ్య పేర్కొన్నారు. బాధిత కుటుంబసభ్యులను మంత్రి జోగు రామన్న, పుర అధ్యక్షురాలు రంగినేని మనిషా పరామర్శించారు.

ఖనిలో వ్యక్తి దారుణ హత్య

✦ హతుడు, హంతకుడు పాత నేరస్థులే

గోదావరిఖని, న్యూస్‌టుడే: గోదావరిఖనిలో ఆదివారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణంలో గతంలో జరిగిన పలు హత్య కేసుల్లో ప్రధాన నిందితునిగా ఉన్న ఆరుకోళ్ల శ్రీనివాస్(40) అలియాస్ బుగ్గల్ శీనును ప్రత్యర్థులు కత్తులు, వేట కొడవళ్లతో నరికి చంపారు. ఏడేళ్ల కిందట కానిస్టేబుల్ ఎర్రగోళ్ల రమేశ్ హత్య కేసులో ప్రధాన నిందితునిగా ఉన్న శ్రీనివాస్‌పై మరికొన్ని హత్య కేసులూ ఉన్నాయి. ఓ భూమికి సంబంధించిన వ్యవహారంలో తలదూర్చడం వల్లనే అతడు హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. గోదావరిఖని ఒకటో పట్టణ పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పట్టణంలోని ఉదయ్‌నగర్‌కు చెందిన ఆరుకోళ్ల శ్రీనివాస్(40) అలియాస్ బుగ్గల్ భార్యా పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఉదయం శ్రీనివాస్ తన గదిలో ఉండగా పెద్ది రవిశంకర్‌తో పాటు మరికొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వచ్చి 'శ్రీను ఉన్నాడా!' అని అడిగారు. భార్య అంజలి విషయం శ్రీనివాస్‌కు చెప్పడంతో లోపలికి పిలిచారు. అప్పటికే వారి చేతుల్లో ఉన్న కత్తులను చూసిన అంజలి అడ్డుకునే ప్రయత్నం చేసింది. వెంటనే శ్రీనివాస్ ఉన్న గదిలోకి దూరిన వ్యక్తులు కత్తులు, వేట కొడవళ్లు, జంబియాతో అతడిపై దాడి చేశారు. శరీరంపై కత్తిపోట్లు, తల్వార్ గాట్లు కావడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ మృతి చెందినట్లు నిర్ధరించుకున్న తర్వాతనే ఇంటి నుంచి బయటకు వచ్చిన నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం శ్రీనివాస్ ఓ దినపత్రికలో పాత్రికేయుడిగా పని చేస్తున్నాడు.

భూ వివాదమే కారణం!

భూ వివాదం విషయంలోనే ఆరుకోళ్ల శ్రీనివాస్ అలియాస్ బుగ్గల శీను హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. మంచిర్యాలలో నివాసం ఉంటున్న గోదావరిఖనికి చెందిన పెద్ది రవిశంకర్ ఓ విశ్రాంత కార్మికుడికి మంచిర్యాలలో భూమి కొనిచ్చాడు. గోదావరిఖనిలో నివాసం ఉండే విశ్రాంత కార్మికుడు భూ వివాదాన్ని పరిష్కరించాలని.. లేదంటే తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని రవిశంకర్‌పై ఒత్తిడి పెంచాడు. రవిశంకర్ భూ వివాదాన్ని సెటిల్ చేసేందుకు ప్రయత్నించినా పరిష్కారం కాలేదు. ఈ క్రమంలోనే విశ్రాంత కార్మికుడు మంచిర్యాల పోలీసులకు అతడిపై ఫిర్యాదు చేశాడు. అయినా అక్కడ ఎలాంటి న్యాయం జరగకపోవడంతో గోదావరిఖనిలో కూడా పోలీసులను ఆశ్రయించాడు. భూమికి సంబంధించిన వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించడంతో ఏం చేయాలో తెలియని విశ్రాంత కార్మికుడు ఆరుకోళ్ల శ్రీనివాస్‌ను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రవిశంకర్‌కు శ్రీనివాస్ వెంటనే భూమికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించాలని హెచ్చరిక చేసినట్లు భావిస్తున్నారు. భూమి వివాదం పరిష్కరించకుంటే తీవ్రంగా ఉంటుందని రవిశంకర్‌ను హెచ్చరించిన నేపథ్యంలోనే అతను పగ పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఏడాది కాలంగా విశ్రాంత కార్మికుడు, రవిశంకర్ మధ్య వివాదం నడుస్తున్నప్పటికీ ఇటీవలే ఈ విషయం శ్రీనివాస్ వద్దకు చేరింది. శ్రీను నుంచి ఒత్తిడి పెరుగుతుండటంతో అంతగా ఆర్థికంగా లేని రవిశంకర్ మరికొంత మందితో కలిసి హత్యకు పథకం వేసినట్లు భావిస్తున్నారు.



శ్రీనివాస్ (దాచిన చిత్రం)

విభిన్న రూపాలు.. చైతన్య క్షేత్రాలు!



ఏసీసీ, న్యూస్‌టుడే

- భక్తిపారవశ్యంలో జిల్లా ప్రజలు
- ఆకట్టుకుంటున్న విగ్రహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

వినాయక చతుర్థి వచ్చిందంటే చాలు జిల్లా మొత్తం భక్తిపారవశ్యంతో మునిగిపోతుంది. వాడవాడలా విగ్రహాలను ఏర్పాటుచేసుకుని నవరాత్రులతో పాటు ప్రత్యేక పూజలు చేస్తారు. జిల్లా కేంద్రంలో ఏటా విగ్రహాల సంఖ్య పెరుగుతుందే తప్ప తరగడం లేదు. ఒక్కో కాలనీలో పదేసి నిలబెడుతూ ప్రజలు తమ భక్తిభావాన్ని చాటుకుంటున్నారు. జిల్లాలో వేల సంఖ్యలో గణనాథులు కొలువుదీరినా మంచిర్యాల పట్టణంలోని పలు వినాయకులు ప్రత్యేకమైనవి. అందులో మూడు మండపాలు భారీ వినాయకులతో పోటీపడితే, ఒక మండపం మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలుస్తోంది. మరో మండపంలో ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ అలరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆకట్టుకుంటున్న ఆయా గణేశ్ మండపాలపై 'న్యూస్‌టుడే' కథనం..

20 ఏళ్లకు పైగా కలిసికట్టుగా..



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డికాలనీకి ప్రత్యేక స్థానం. శ్రీరాం గణేశ్ మండలి పేరుతో 20 ఏళ్లుగా నిర్వహిస్తున్న గణనాథుడి ఉత్సవాలు వైభవంగా జరుగుతుంటాయి. మొదటి రోజు నుంచి నిమజ్జనమయ్యే వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలతో ఆకట్టుకుంటారు. రెండేళ్ల నుంచి జిల్లా స్థాయి సాంస్కృతిక సంబరాలు ఏర్పాటు చేస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఇక్కడ మహిళల భాగస్వామ్యం కూడా ఎక్కువగా ఉండటంతో ఏటా వేడుకలను అంగరంగ వైభవంగా జరిపిస్తున్నారు. నిమజ్జనం సందర్భంగా వీరి సందడి అంబరాన్నంటేలా ఉంటుంది. మహిళలు, చిన్నారుల కోలాటాలు, యువకుల నృత్యాలు ప్రత్యేక వేషధారణలతో అలరిస్తారు. వినాయకుడి విగ్రహం చిన్నదైనా వీరి ఏర్పాట్లు ప్రత్యేకమైనవి.

18 ఏళ్లుగా.. ఒక్కో అడుగు పెంచుతూ..



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28, 29 వార్డులకు సంబంధించిన ఏకదంతుడి విగ్రహం జిల్లా కేంద్రానికే తలమానికం. విగ్రహం ఏర్పాటు చేసిన 18 ఏళ్లలో 10 సార్లకు పైగా హిందూ ఉత్సవ సమితి నిర్వహించే ఉత్తమ గణేషుడి పోటీల్లో మొదటిస్థానం కైవసం చేసుకుంది. ప్రతిష్ఠించే రోజే భారీ ప్రదర్శనగా మేళతాళాలతో, భాజభజంత్రీలతో ఊరేగింపు చేపట్టి ఘనంగా నిర్వహిస్తారు. 8 అడుగులతో ప్రారంభమైన ఈ సిద్ధివినాయకుడి గణేశ్ మండలి ఈ ఏడాది 17 అడుగులకు చేరింది. చివరగా గోదావరిలో నిమజ్జనం అయ్యే వినాయకుడు ఇదే కావడం విశేషం. చివరిరోజు ఆయా కాలనీవాసుల యువత, మహిళల నృత్యాలు అబ్బురపరుస్తాయి. పట్టణంలోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సిద్ధివినాయకుడిని తప్పకుండా దర్శించుకుంటారు.

ఆదర్శం.. బాలగణేశుడు



పర్యావరణానికి ఎటువంటి హాని కలిగంచకుండా రెండేళ్లుగా భారీ మట్టివినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నాడు బాల గణేశ్ మండలి గణనాథుడు. ఆరేళ్ల ముందు నుంచే ఇక్కడ మండపాన్ని ఏర్పాటు చేసినా నాలుగుసార్లు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలనే నిలబెట్టారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు మట్టి వినాయకులనే పూజించాలని చేస్తున్న ప్రచారంపై అవగాహన పొంది మట్టి వినాయకులనే ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహాన్ని గతేడాది నుంచి ఇక్కడి యువత సుమారు 20 మంది ప్రత్యేక డిజైన్ సిద్ధం చేసుకుని పక్క రాష్ట్రం మహారాష్ట్రలో తయారుచేయిస్తున్నారు. ఇలా ఒక్కో ఏడాది ఒక్కో రూపంలో కొలువుదీరుతున్నాడు. ఈ ఏడాది ఛత్రపతి శివాజీ రూపంలో సహజ రంగులతో కూడిన భారీ గణేశుడి విగ్రహం ఆశ్చర్యపరుస్తోంది. మట్టి వినాయకుడు కొలువుదీరిన ఈ మండపాన్ని చూసేందుకు స్థానికులు వరుస కడుతున్నారు. నిర్వాహకులు కూడా మట్టి వినాయకులనే పూజించాలని ప్రచారం చేస్తున్నారు.

బొజ్జ గణపయ్య.. నీవు ప్రత్యేకమయ్యా..



జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో సగభాగం, 26వ వార్డులో కొంత భాగం కలుపుకొని బొజ్జగణపయ్య గణేశ్ మండలిగా ఏర్పాటు చేశారు. తొమ్మిదేళ్ల కిందట 8 అడుగులతో మొదలైన విగ్రహం ఎత్తు ఏటా రెండు అడుగుల ఎత్తు పెంచుకుంటూ నేడు 16 అడుగులకు చేరింది. ఏటా మండపం నిర్మాణానికి ఎదురవుతున్న ఇబ్బందిని గ్రహించి ఈ ఏడాది ఏకంగా తమ కాలనీ రహదారిలో ప్రజలకు సమస్యల లేకుండా దీర్ఘకాలిక వేదికను ఏర్పాటు చేసుకున్నారు మండలిలో పేరు పెద్దలదైనా దాదాపు 25 మంది యువత కలిసికట్టుగా నవరాత్రులను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. బొజ్జ గణపయ్య లడ్డు వేలంలో అత్యధికంగా పలికేది కూడా ఇదే.. గతేడాది రూ. 50 వేలకు పైగా పాటపాడి మధిర రాజగోపాల్ అనే యువకుడు స్వామి వారి ప్రసాదాన్ని దక్కించుకుని కాలనీ ప్రజలకు పంచిపెట్టారు.

పట్టణానికి ప్రత్యేకం.. భజరంగ్‌దళ్ యూత్..



పురపాలక కార్యాలయం రోడ్‌లో భజరంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే గణనాథుడి మండపం ప్రత్యేకం. మొదటిరోజే తమ ఇంట్లో పూజలు పూర్తిచేసుకున్న అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసే విగ్రహాన్ని దర్శించుకుంటారు. ఏటా ఒక్కో రూపంలో కొలువుదీరే ఏకదంతుడు ఈసారి మహరాజు అవతారంలో ఆకట్టుకుంటూ దశాబ్ద ఉత్సవాలు జరుపుకొంటున్నాడు. మండపం ఏర్పాటు చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు 15 అడుగులకు తగ్గకుండా ఏర్పాటు చేస్తున్నారు. గత పదేళ్ల నుంచి విగ్రహ దాత కూడా ఒక్కరే కావడం ఇక్కడ ప్రత్యేకం. అర్జున్‌సింగ్ అనే యువకుడు ఏటా విగ్రహాన్ని అందించి తన భక్తి భావాన్ని చాటుతున్నారు. ప్రతిరోజు ఇక్కడ అందించే ప్రసాదాలు విభిన్నంగా ఉంటాయని, రుచిగా ఉంటయని స్థానికులు చెబుతాం

కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

టీపీసీసీ కార్యదర్శి ఎం.సూరిబాబు



నియామక పత్రం అందజేస్తున్న టీపీసీసీ కార్యదర్శి ఎం.సూరిబాబు

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని టీపీసీసీ కార్యదర్శి ఎం. సూరిబాబు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిలుమల శంకర్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో భీమిని, కన్నెపల్లి యువజన సంఘాలకు అధ్యక్షులుగా నియమితులైన నాయకులకు నియామకపత్రాలు అందజేశారు. భీమిని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆకుల లచ్చన్న, కన్నెపల్లి మండల యువజన అధ్యక్షులుగా అట్ల రమేష్‌లకు రాష్ట్ర యువజన అధ్యక్షులు అనిల్‌కుమార్ జారీ చేసిన నియామక పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కె. శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లారపు చిన్నరాజం, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు అన్వర్‌ఖాన్, నాయకులు జావెద్‌లు పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటు



పురపాలక కార్యాలయానికి చేరుకున్న ఎల్‌ఈడీ దీపాలు

వందనం

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాల పురపాలక సంఘంలో అర్థంతంగా ఆగిన ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటును మళ్లీ ఈఈఎస్ఎల్ సంస్థ నిర్మిస్తోంది. పట్టణంలో దాదాపు ఎనిమిది వేల ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా 1,139 అమర్చి, కార్మికుల వేతనాలు వివాదంతో దీపాల ఏర్పాటులో జాప్యం చేశారు. ఈ విషయంపై 'ఈనాడు'లో ఈ నెలలో 23న 'కాంతుల దీపం..నిరంతర జాప్యం' అని ప్రచురితమైన కథనానికి పురపాలక అధికారులు స్పందించారు. నిర్మాణం మధ్యలో ఆగిన కాంతుల దీపాలను మళ్లీ ఈఈఎస్ఎల్ సంస్థ సిబ్బంది అమర్చుతున్నారు. వీటి ఏర్పాటుతో మంచిర్యాల పట్టణంలో కరెంటు బిల్లు తగ్గి, విద్యుత్ ఆదా అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం వాడుతున్న విద్యుత్ దీపాలతో నెలకు రూ. 11 లక్షలు కరెంటు బిల్లు వస్తోంది. ఈ దీపాల ఏర్పాటుతో నెలకు రూ. 5.5 లక్షల కరెంటు బిల్లు తగ్గుతుందని మున్సిపల్ అధికారులు తెలిపారు.

నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపాలి



మాట్లాడుతున్న హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రజనీష్‌జైన్

ఏసీసీ, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా కేంద్రంలో వచ్చే నెల 5న నిర్వహించే వినాయకుడి నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపాలని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రజనీష్‌జైన్ కోరారు. స్థానిక ముఖరాం చౌరస్తాలో ఏర్పాటు చేసే వినాయకచౌక్ వేదిక వద్ద ఊరేగింపుగా వెళ్లే ప్రతి గణేశుడి మండలి పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఆదివారం లారీ ట్రాన్స్‌పోర్టు ఓనర్స్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జనానికి అవసరమయ్యే అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత అధికారులను సంప్రదిస్తామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని జిల్లా పాలనాధికారితో పాటు ప్రజాప్రతినిధులు హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గోలి రాము, ఉపాధ్యక్షులు పుర కోఆప్షన్ సభ్యుడు తోట తిరుపతి, సురేష్‌బల్దువా, కోశాధికారి ప్రొద్దుటూరి మధుసూదన్‌రెడ్డి, ప్రచార కార్యదర్శులు లింగన్నపేట విజయ్‌కుమార్, రంజిత్ మహంతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

భీమారం(చెన్నూరు గ్రామీణం): భీమారం మండలంలోని పోలంపల్లిలో ఆదివారం రోటరీక్లబ్ మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో తమ సేవలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు అబ్రహం, సత్యనారాయణ, కుమారస్వామి, శ్రీనివాస్, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచి సౌమ్య నాగమణి, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అన్నివర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని భాజపా జిల్లా కోశాధికారి డీవీ దీక్షితులు పేర్కొన్నారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు చల్ల రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఆర్కే-6 కొత్తరోడ్‌లో పారిశుద్ధ్య సమస్యలు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగాపూర్ పంచాయతీ పరిధి ఆర్కే-6 కొత్తరోడ్‌లో పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కాలనీలకు సమీపంలోని రహదారుల పక్కన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. రహదారులకు పక్కనే చెత్తకుప్పలు ఉండటం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కాలనీల్లోని మురుగునీటి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో వాటి నుంచి దుర్వాసన వస్తోంది. ఆర్కే-6 కొత్తరోడ్‌లోని చికెన్ సెంటర్లు, ఇళ్లలోంచి తీసుకువచ్చిన వ్యర్థాలు, చెత్తను రోడ్డు పక్కనే వేస్తున్నారు. దీంతో ఇక్కడ పందుల సంచారం పెరిగింది. రోడ్డు పక్కన వేసిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా దూర ప్రాంతాలకు తరలించాల్సి ఉండగా వారానికి ఒక్కసారి తొలగిస్తున్నారు. ఆర్కే-6 కొత్తరోడ్‌లోని పోచమ్మ గుడి ముందు, ఆర్కే-8 డిస్పెన్సరీ వెనకాల చెత్తకుప్పలు పేరుకుపోతున్నా పంచాయతీ సిబ్బంది వాటిని తొలగించడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లకు సమీపంలో చెత్తకుప్పలు ఉండటం వల్ల దోమలు, ఈగల వృద్ధి చెంది అనారోగ్యం బారిన పడుతున్నట్లు వారు వాపోయారు. పంచాయతీ సిబ్బంది స్పందించి తరచూ చెత్తకుప్పలను తొలగిస్తే ఎలాంటి సమస్యలు తలెత్తవని కాలనీవాసులు కోరుతున్నారు.



ఆర్కే-6 కొత్తరోడ్‌లో రహదారి పక్కన వేసిన చెత్త, సంచరిస్తున్న పందులు

పంచాయతీ సిబ్బంది చురుగ్గా వ్యవహరించాలి

రహదారులు, ఇళ్లకు సమీపంలో పేరుకుపోయిన చెత్తకుప్పలను పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడూ ట్రాక్టర్ల ద్వారా దూర ప్రాంతాలకు తరలిచేందుకు చర్యలు తీసుకోవాలి. అప్పుడే కాలనీలన్నీ పరిశుభ్రంగా ఉండి దోమల నివారణ, పందుల బెడద తగ్గుతుంది. రోడ్డు ప్రక్కన చెత్త వేయకుండా స్థానికులకు అవగాహన కల్పించాలి. పంచాయతీకి వచ్చిన ట్రైసైకిళ్లను వినియోగించి ఇళ్లలోని చెత్తను నివాసాలకు దూరంగా వేసేలా చూడాలి. కాలనీల్లోని మురుగునీటి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వాటిలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి. కాల్వలు లేని చోట కొత్తకాల్వలు నిర్మించి, శిథిలావస్థకు చేరుకున్న కాల్వలను పంచాయతీ పాలవకర్గం సభ్యులు మరమ్మతులు చేయించాలి. పందుల యజమానులకు చెప్పి అవి కాలనీల్లో తిరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పారిశుద్ధ్యంపై ప్రజలు సూచించిన సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి.



ఆర్కే-6 కొత్తరోడ్‌లో పోచమ్మగుడి ముందు పేరుకుపోయిన చెత్త

చెత్తకుప్పలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం

- ఎస్‌కే సఫ్దర్‌అలీ, కార్యదర్శి సింగాపూర్ పంచాయతీ

ఆర్కే-6 కొత్తరోడ్‌లోని రహదారుల పక్కన పేరుకుపోయిన చెత్తకుప్పలను పంచాయతీ సిబ్బందితో తొలగించేలా చర్యలు తీసుకుంటాం. పోచమ్మగుడి ముందు, ఆర్కే-8 డిస్పెన్సరీ వెనకాల చెత్త వేయొద్దని ఇదివరకే స్థానికులకు తెలిపినా వారు ఎప్పటిలాగే వేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతాల్లో రహదారిపైకి చెత్త వచ్చి చేరుతోంది. పంచాయతీలోని ట్రైసైకిళ్లను వినియోగించి ఇళ్లలోని చెత్తను దూరప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టుతాం. పంచాయతీ ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను రహదారుల ప్రక్కన కాకుండా దూర ప్రాంతాల్లో పోసేలా చొరవ చూపాలి.

సామాజిక రుగ్మతలను రూపుమాపడమే 'రోటరీ' లక్ష్యం



లక్సెట్టిపేటలో మాట్లాడుతున్న రోటరీ గవర్నర్ అబ్రహం

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: సామాజిక రుగ్మతలను రూపుమాపడమే రోటరీ ఇంటర్నేషనల్ లక్ష్యమని రోటరీ 3150 జిల్లా గవర్నర్ జె. అబ్రహం అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో రుగ్మతలను పూర్తిస్థాయిలో నిర్మూలించడం కేవలం ప్రభుత్వాలతోనే సాధ్యం కాదని చెప్పారు. ప్రభుత్వాలు ఎక్కడ విఫలం చెందుతాయో అక్కడి నుంచే రోటరీ లాంటి స్వచ్ఛంద సంస్థల సేవలు అవసరం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పోలియో నిర్మూలించడంలో అందించిన విధంగానే దేశంలో వంద శాతం అక్షరాస్యత సాధించే దిశగా రోటరీ సహకారం అందించేందుకు చర్యలు ప్రారంభించిందని వివరించారు. దీనిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కలిపిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ బాశెట్టి చంద్ర గుప్త, హన్మంత్‌రెడ్డి, రజినీష్‌చంద్, చంద్ర శేఖర్, కిరణ్ కుమార్, శ్రీరామమూర్తి, పల్లెర్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

తెలంగాణ ఉద్యమంలో కళాకారులదే ప్రధాన పాత్ర

మంచిర్యాల అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమంలో కళాకారులు ప్రధానమైన పాత్ర పోషించారని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టీఎన్జీవోఎస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో కవులకు, కళాకారులకు కొదవ లేదని, వారి ప్రతిభ అపారమని కొనియాడారు. విభిన్న సంస్కృతుల తెలంగాణను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేస్తున్నది కళాకారులేనని పేర్కొన్నారు. అనంతరం పలువురు తెలంగాణ సంస్కృతిపై అలపించిన గేయాలు, కవితలు ఆహుతులను అలరించాయి. జాగృతి జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి ప్రేంరావు అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో జాగృతి నాయకులు సుధాకర్, దేవేందర్, పత్తి సత్తయ్య, తిరుమల, శ్రావణ్‌గౌడ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: పంచాయతీ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ కమిటీని ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్టుకోల బాపన్న, ఉపాధ్యక్షుడిగా నర్సింగోజు శివమూర్తి, ప్రధాన కార్యదర్శిగా పాలోజి తిరుపతి, కోశాధికారిగా పుట్టపాక రమేశ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బానావత్ శంకర్, జాడి రాజేశ్వర్, నాగుల శ్రీధర్‌లు పాల్గొన్నారు.



లక్సెట్టిపేటలో నినాదాలు చేస్తున్న ఉద్యోగులు



నాటుతున్న గురువు డా.ఆసాది ఏసుదాసు

సీఎస్ఐ చర్చిలో హరితహారం

కృష్ణాకాలనీ(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియా కృష్ణాకాలనీలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి గురువు డా.ఆసాది ఏసుదాసు, కమిటీ సభ్యులు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గురువు మాట్లాడుతూ హరితహారంలో భాగంగా తమవంతు బాధ్యతగా చర్చిలో 230 మొక్కలు నాటినట్లు తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలను నాటి వాటిని రక్షించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో చెట్లను పెంచడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని తద్వారా మానవాళికి ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ కార్యదర్శి కామిల్ల వినయ్‌ప్రశాంత్, సభ్యులు వై.అగస్టిన్, ఇమాన్యూయల్, ప్రభుదాస్, ప్రేందాస్, కార్తిక్, సత్యం శ్యామ్యూల్స్, సంతోష్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేంసాగర్‌రావును విమర్శించడం విడ్డూరం

హాజీపూర్ (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: తెరాస నాయకులు భూముల కబ్జాలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో హాజీపూర్ తెరాస నాయకులు మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావును విమర్శించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ మండల నాయకులు బేర ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రవి పేర్కొన్నారు. హాజీపూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెరాస నాయకులపై వస్తున్న ఆరోపణలను రుజువు చేసుకోకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను విమర్శించడంపై వారు మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడిన పక్షంలో ఇతర పార్టీల నాయకులను విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు ప్రజలకు సేవచేసేందుకే రాజకీయాల్లోకి వచ్చారని భూములు, ఆస్తులు సంపాదించుకోడానికి రాలేదన్నారు. ఇకనైనా తెరాస నాయకులు నిజాయతీని రుజువుచేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకి సత్యం, శ్రీనివాస్‌గౌడ్, కుమార్‌యాదవ్, కుటుంబరావు,రావుల లక్ష్మణ్‌బాబు, శ్రీశైలం, బొడ్డు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బేర ప్రభాకర్, తదితరులు

ఆర్థిక సహాయం అందజేత

లక్సెట్టిపేట: మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్ రావు ఆదివారం పలువురికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన పట్టణంలోని మహాలక్ష్మీ వాడకు చెందిన శ్రీనివాస్, సత్యసాయి నగర్‌కు చెందిన ఖలీల్‌తో పాటు కిడ్నీ వ్యాధితో మృతి చెందిన మోదెలకు చెందిన భూమయ్య కుటుంబాలకు, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఊత్కూర్‌కు చెందిన భీమయ్యకు ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తవెంకటేశ్వర్లు, మోత్కూరి వెంకటస్వామిగౌడ్, రాందేనివెంకటేశ్, పెండెంరాజు, అత్తర్‌సింగ్, రంజిత్‌సింగ్, రంజాన్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఏసీసీ, న్యూస్‌టుడే: మంచిర్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని స్థానిక ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆనాథాశ్రమంలోని వృద్ధులకు వైద్యుడు నాగేశ్వరరావుతో వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్‌బాబు, కార్యదర్శి కొత్త సురేందర్, సీనియర్ సభ్యులు వి.శ్రీనివాసరావు, వినయ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, గోలి రాము, రాజేశ్వరరావు, ఆశ్రమం నిర్వాహకులు భాస్కర్‌రెడ్డి, చందూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

ఏసీసీ, న్యూస్‌టుడే: వేంకటేశ్వర - జయ జానకి నాయక, ఏషియన్ శ్రీనివాస - ఫిదా, లక్ష్మి- అర్జున్‌రెడ్డి, మయూరి - నేనే రాజు నేనే మంత్రి

మంచిర్యాల



కస్తూర్బాగాంధీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జైపూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కస్తూర్బా పాఠశాల్లో 6, 7వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తులను బుధవారంలోగా పాఠశాల్లో అందజేయాలని సూచించారు.

ప్లాస్టిక్ సీసాల నీరే దిక్కు!

- ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కరవు
- పట్టించుకోని అధికారులు

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నాం.. విద్యార్థులను చేర్పించండి అంటూ ఏటా ప్రభుత్వం, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి విద్యార్థులను పాఠశాలల్లో చేర్చుకుంటున్న తరుణంలో కనీస మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అనేక పాఠశాలల్లో తాగునీటి కోసం చేతిపంపులు, కుళాయిలు, జలమణి లాంటి పథకాలతో లక్షలాది రూపాయలు వెచ్చించినప్పటికీ ఫలితం ఉండడం లేదు. పాఠశాలల్లో కనీసం తాగునీటి వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. మధ్యాహ్నభోజనం దృష్ట్యా తాగునీటిని విధిగా అందించాల్సి ఉన్నప్పటికీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదు. దీంతో అనేక మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు తాగునీటిని ప్లాస్టిక్ సీసాల్లో ఇంటి నుంచే తెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్, మంచిర్యాల, నస్పూర్ మండలాల్లోని


మధ్యాహ్నభోజనంలో ప్లాస్టిక్ సీసాల నీటిని తాగుతున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో అధ్వానంగా ఉన్న తాగునీటి వసతులపై 'న్యూస్‌టుడే' కథనం...

పాఠశాలల్లో తాగునీటి పరిస్థితి ఇదీ...

నియోజకవర్గంలోని మంచిర్యాల, హాజీపూర్, లక్సెట్టిపేట, దండేపల్లి, నస్పూర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 650 మంది ఉపాధ్యాయులు బోధన చేస్తుండగా 15 వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరి దాహార్తి తీర్చేందుకు చేతిపంపులు, కుళాయిలు, బావులు, జలమణి తదితర పథకాల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. అనేక పాఠశాలల్లో చేతిపంపులు సక్రమంగా పనిచేయడం లేదు. కరెంటు బిల్లుల మోతతో పలు పాఠశాలల్లో విద్యుత్తును తొలగించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విద్యార్థులకు తాగునీరు సక్రమంగా అందడం లేదు. మంచిర్యాల, హాజీపూర్, నస్పూర్, లక్సెట్టిపేట, దండేపల్లి మండలాల్లో గత ఏడాది విద్యాశాఖ రూపొందించిన డైస్ వివరాల ప్రకారం 30 పాఠశాలల్లో మాత్రమే నీటి సరఫరా సక్రమంగా లేదని వివరించారు. క్షేత్రస్థాయిలో డైస్ వివరాలకు విరుద్ధంగా అనేక పాఠశాలల్లో తాగునీటిని విద్యార్థులు ఇంటి నుంచే సీసాల్లో తెచ్చుకుంటున్నారు. చేతిపంపులు మరమ్మతులకు నోచుకోక అలాంటి సమస్యలతో విద్యార్థులు తాగునీరందక అవస్థలు పడుతున్నారు. తెచ్చుకున్న తాగునీరు సాయంత్రం వరకు సరిపోక అవస్థలు పడుతున్నారు. నీటి కొరత ఓ వైపు వేధిస్తుండగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషిచేయడం లేదు. పాఠశాలల్లో తాగునీటి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో అనేక పాఠశాలల్లో విద్యార్థులు బోరుబావుల వద్దనే క్యూలు కడుతున్నారు. మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులు చేతులు శుభ్రం చేసేందుకు, తాగునీటికి ఒకే బోరుబావి ఉండడంతో అవస్థలు పడుతున్నారు.

నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు..

మండలం	పాఠశాలలు	నీటిసౌకర్యం ఉన్నవి	నీటిసౌకర్యం లేనివి
దండేపల్లి	67	59	08
లక్సెట్టిపేట	57	56	01
హాజీపూర్	39	35	04
మంచిర్యాల	37	31	06
నస్పూర్	20	14	06

అటకెక్కిన జలమణి పథకాలు...

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రక్షిత తాగునీటిని అందించేందుకు వీలుగా ప్రభుత్వం జలమణి పథకం ద్వారా నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాలలకు తాగునీటిని శుద్ధి చేసే పరికరాలను మంజూరు చేసింది. ఇవి ఏ పాఠశాలలోనూ సక్రమంగా పనిచేయడం లేదు. పలు పాఠశాలల్లో దాతలు, ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బులతో మరమ్మతులు చేయించినప్పటికీ అనేక పాఠశాలల్లో నిరుపయోగంగానే ఉన్నాయి.

తాగునీటి సమస్యలు లేవు

– దాసరి శ్రీనివాస్, మండల విద్యాధికారి, మంచిర్యాల

మంచిర్యాల, హాజీపూర్, నస్పూర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బోరుబావులు ఉన్నాయి. ఏ పాఠశాలలోనూ తాగునీటి కష్టాలు లేవు. విద్యార్థులకు అందుబాటులో ఉండేవిధంగా అటెండర్ల సహాయంతో రంజన్లలో తాగునీటిని ఏర్పాటు చేశాం. బోరుబావులకు చిన్న చిన్న మరమ్మతులు ఉన్నట్లయితే పాఠశాలల ప్రధానోపాధ్యాయులే పునురుద్ధరించి తాగునీటికి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించాం.


బోరుబావి నీటిని తాగుతున్న విద్యార్థులు



తాగునీటి వసతి కరవైన కొండాపూర్ పాఠశాల

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: గణపతి నవరాత్రుల్లో భాగంగా శ్రీరాంపూర్, సీసీసీ ఏరియాల్లోని గణపతి మండళ్ల వద్ద నిర్వాహకులు ఆదివారం ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. శ్రీరాంపూర్ ఆర్కే-6 కాలనీ శివాలయంలో శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు అధికారి కవీంద్ర దంపతులు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందారం ఓసీపీ ప్రాజెక్టు అధికారి రాజేశ్వర్‌రెడ్డి, శివాలయం కమిటీ అధ్యక్షుడు గొట్టం తిరుపతిరెడ్డి, సభ్యులు మామిడి నర్సయ్య, పాపిరెడ్డి, కలవేన తిరుపతి, సరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీసీ కార్నర్‌లోని శ్రీలక్ష్మి గణపతి మండలి వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనుమండ్ల వెంకట్‌రెడ్డి, గోపాల్, గోపతి తిరుపతి, రవి తదితరులు పాల్గొన్నారు.


ఈనాడు కార్యాలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న సభ్యులు

మంచిర్యాల పట్టణం: మంచిర్యాలలోని చింత పండువాడలోని గణేశ్ మండలిలో డాక్టర్ అగు మంచురాణి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని గొంగళ్ల శంకర్, చుక్క రామరాజు, క్రాంతి కుమార్, సత్యనారాయణ, శంకర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భోజనాలు చేశారు.

హాజీపూర్ (మంచిర్యాల గ్రామీణం): హాజీపూర్ మండలంలో గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన లంబోధరునికి ప్రజలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండలంలోని వేంపల్లి, గుడిపేట, నంనూరు, హాజీపూర్, దొనబండ, పడ్తనపల్లి, కర్ణమామిడి, పెద్దంపేట, ముల్కల్ల తదితర గ్రామాల్లోని గణేశుడి మండపాల్లో భక్తులు పూజలు చేసిన అనంతరం ప్రసాదాల వితరణ చేశారు. పలు గ్రామాల్లో అన్నదానాలు చేశారు. గణేశుడి మండపాల్లో భజనలు, నృత్యాలతో సందడి నెలకొంది.

ఏసీసీ: గణేశుడి నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. గణపయ్యకు ఘనంగా పూజలు జరిపిస్తున్నారు. ప్రత్యేక నైవేద్యాలు, అన్నదానాలతో గణేశుని మండపాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 'ఈనాడు' కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హరీఓం గణేశ్ మండలిలో ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యుడు రాజేశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

చిన్నారులతో సరస్వతిపూజ

స్థానిక ఆర్యవైశ్య సంఘం, వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీవిశ్వనాథ ఆలయ కాలక్షేప మండపంలో కొలువుదీరిన ఏకదంతుడికి పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అర్చకుడు నరహరిశర్మ చిన్నారులతో గణపతి, సరస్వతి పూజలు జరిపించారు. సుమారు 250 మంది చిన్నారులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ముల్కల్లలో నెలకొల్పిన వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు


చిన్నారులతో సరస్వతిపూజ జరిపిస్తున్న అర్చకులు నరహరిశర్మ


గణేశుడికి పూజలు చేస్తున్న భక్తులు


పారాయణం చదువుతున్న మహిళలు


కృష్ణాకాలనీలో పూజలు నిర్వహిస్తున్న ఎస్సార్పీ ఓసీపీ పీఓ


సీసీసీలో భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

రైతులకు దన్ను.. క్లస్టర్ కేంద్రం

- మండలానికో వ్యవసాయ భవనం నిర్మాణం
- మెరుగుపడనున్న సేవలు

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే

వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం తాజాగా రైతులకు మరింత మేలు చేసేలా మరో నిర్ణయం తీసుకుంది. క్లస్టర్ కేంద్రాల్లోనే రైతు భవనాలను నిర్మించాలని నిర్ణయించి తగు చర్యలు చేపట్టింది.. ఇందుకు సంబంధించి రాష్ట్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల నుంచి జిల్లా వ్యవసాయశాఖకు ఆదేశాలు రాగా తదనుగుణంగా ఇటీవల ప్రతిపాదనలు పంపించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు (ఏఈవోలు) విధులు నిర్వర్తించే క్లస్టర్‌లోనే రైతు భవనాల నిర్మాణంతో అన్నదాతలకు మెండుగా ప్రయోజనాలు కలగనున్నాయి. ఈ నేపథ్యంలో రైతు భవనాల నిర్మాణం, రైతులకు కలిగే మేలుపై 'న్యూస్‌టుడే' కథనం..

విధులు నిర్వర్తించే క్లస్టర్లలోనే రైతు భవనాలను నిర్మించడంతో అన్నదాతల చెంతనే సౌకర్యాలు ఏర్పడనున్నాయి. జిల్లాలో ఉన్న భూముల ఆధారంగా 48 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ఒక్కోదానికి ఒక ఏఈవోను నియమించాల్సి ఉంది. వీరి సేవలను రైతులకు మరింతగా చేరువ చేసేందుకు వారు విధులు నిర్వర్తిస్తున్న కేంద్రాల్లోనే రైతు భవనాలను నిర్మించనున్నారు. జిల్లాలోని 48 క్లస్టర్లలో రైతు భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు వెళ్లాయి. క్లస్టర్ కేంద్రాల్లో నిర్మించేందుకు రైతు భవనాలతో రైతుల బహుళ ప్రయోజనాలు ఏర్పడనున్నాయి. రైతు భవనాలను అర ఎకరంలో నిర్మించేందుకు సర్కారు నిర్ణయించింది. అందులో ఏఈవో కార్యాలయం, భూసార పరీక్ష కేంద్రం, ఎరువులు, విత్తనాలు నిల్వ కోసం గడ్డంగి, రైతులతో సమావేశాల నిర్వహణకు గదిని నిర్మించనున్నారు. ఒక్కో భవన నిర్మాణానికి సుమారు రూ.15 లక్షలు కేటాయించాలని నిర్ణయించినట్లు ప్రాథమిక సమాచారం.. రైతు భవనాల ఏర్పాటుతో రైతుల చెంతకు వ్యవసాయశాఖ సేవలు రానున్నాయి.

మండలాలు	14
వ్యవసాయ విస్తీర్ణం	98,565 ఎకరాలు
క్లస్లర్లు	14
పనిచేస్తున్న ఏఈవోలు	32

కార్యాలయాలు లేక ఇబ్బంది..

రైతుల సాగు భూముల్లో భూసార పరీక్షలు చేయడం ద్వారా వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. పంటలు సాగుచేసే నేలల స్వభావం, పోషకాల గుర్తింపు, తక్కువ మోతాదులో ఉన్న పోషకాలను గుర్తించి వాటిని పెంపొందించుకునేందుకు రైతులకు సూచనలు, సలహాలు అందించడంలో భూసార పరీక్షల ఫలితాలు దోహదపడతాయి. పరీక్షలు నిర్వహించిన రోజు, లేదా మరుసటి రోజు రైతులకు ఫలితాలు అందించే అవకాశం ఉంది. పరీక్షల ద్వారా భూమిలోని భౌతిక, రసాయన, జింక్, ఐరన్ తదితర 12 రకాల వివరాలు రైతులకు తెలుస్తాయి. పరీక్షల నిర్వహణకు వసతి లేకపోవడంతో జిల్లాకు 35 భూసార పరీక్షల కిట్లు మంజూరైనా ప్రయోజనం లేకుండా పోయింది. రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీ, అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రైతులతో సమావేశాల నిర్వహణకు పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలే దిక్కవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏఈవోల క్లస్టర్లలో రైతు భవనాలను నిర్మించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందింది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో 48 క్లస్టర్ కేంద్రాల్లో భవనాల నిర్మాణానికి వ్యవసాయశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించారు.



బరైతుల సమాచారాన్ని ట్యాబ్‌లో నమోదు చేస్తున్న ఏఈవో

ప్రభుత్వ స్థలాల కోసం అన్వేషణ

వ్యవసాయ సముదాయ కేంద్రాల్లో రైతు భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలు ఎంపికకు కసరత్తు ప్రారంభమైంది. అవసరమైన స్థల సేకరణ కోసం జిల్లా పాలనాధికారికి లేఖను అందించారు. జిల్లా పాలనాధికారి నుంచి జిల్లాలోని అన్ని తహసీల్దారు కార్యాలయాలకు ఆదేశాలు వెళ్లాల్సి ఉంది. స్థలాల ఎంపిక పూర్తైన తర్వాత భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయనుంది. రైతు భవన నిర్మాణానికి 500 గజాల విస్తీర్ణంలో స్థలం అవసరం ఉంటుంది. స్థల సేకరణ కోసం వ్యవసాయాధికారులు సైతం తమవంతుగా ప్రయత్నం చేస్తున్నారు.

48 భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం

-దాదరావు, జిల్లా వ్యవసాయాధికారి-మంచిర్యాల

జిల్లాలోని 48 క్లస్టర్లలో రైతు భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. భవన నిర్మాణానికి 500 గజాల స్థలం అవసరం ఉంటుంది. వసతి లేకపోవడంతోనే భూసార పరీక్షల్లో జాప్యం జరుగుతోంది. రైతు భవనాలతో అన్నదాతలకు వ్యవసాయశాఖ సేవలు మరింతగా చేరువ అవుతాయి. స్థల సేకరణ విషయంలో ప్రత్యేక తీసుకుంటాం.



చెన్నూరు పట్టుపరిశ్రమకు చెందిన క్వార్టర్‌లో కొనసాగుతున్న చెన్నూరు మండల వ్యవసాయశాఖ కార్యాలయం ఇది. ఏళ్లతరబడి ఆత్మ భవనంలో మండల వ్యవసాయశాఖ, ఏడీఏ కార్యాలయాలు కొనసాగాయి. ఆరునెలల కిందట ఏవో కార్యాలయాన్ని పట్టుపరిశ్రమకు చెందిన క్వార్టర్‌లో ఏర్పాటు చేశారు. ఇక్కడ వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. భూసార పరీక్షల నిర్వహణ, విత్తనాలు, ఎరువుల పంపిణీ ఇందులో సాధ్యం కాదు. ప్రభుత్వ నిర్ణయంతో చెన్నూరులోనూ రైతు భవనం నిర్మాణం కానుంది. దీంతో రైతుల సమస్యలు తీరుతాయి.

అక్రమార్కుల నుంచి ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

భాకపా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుండా మల్లేష్



మాట్లాడుతున్న గుండా మల్లేష్

మంచిర్యాల(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి అక్రమార్కుల నుంచి వాటిని రక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుండా మల్లేష్ కోరారు. ఆదివారం మంచిర్యాలలో భాకపా జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల శివారులోని సర్వే నెంబరు 324లో 119 ఎకరాల భూమిలో 57.4 ఎకరాలు కబ్జాకు గురైందని ఆయన తెలిపారు. ఈ భూమి స్థానిక ఎమ్మెల్యే తండ్రి పేరుతో రెవెన్యూ రికార్డుల్లో నమోదైనా.. ఇప్పటికీ దీనిపై ఎమ్మెల్యేగానీ, రెవెన్యూ అధికారులుగానీ స్పష్టత ఇవ్వడం లేదన్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత శాసనసభ్యుడిపై ఉందన్నారు. కబ్జాకు గురైన భూమిని అధికారులు స్వాధీనం చేసుకొని దాన్ని పేద ప్రజలకు పంపిణీ చేయాలని ఆయన డిమాడు చేశారు. జిల్లాలోని భూదాన భూములు, చెరువు శిఖం భూములు అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే ప్రభుత్వ భూములకు రక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాకపా జిల్లా కార్యదర్శి కలవేన శంకర్, మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మేకల దాసు, భాకపా నాయకులు దేవి పోచన్న, కుర్ర అంజి, మాణిక్యం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



కుంటాల జలపాతం వద్ద పర్యాటకులు

కుంటాల జలపాతానికి పర్యాటకుల తాకిడి

నేరడిగొండ, న్యూస్‌టుడే: నేరడిగొండ మండలంలోని కుంటాల జలపాతం వద్ద ఆదివారం యాత్రికుల సందడి నెలకొంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు జలపాత అందాలను వీక్షిస్తూ మంత్రముగ్ధులయ్యారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పరవళ్లు తొక్కుతున్న జలపాత దృశ్యాలను ఛాయాచిత్రాలు తీసుకొన్నారు. జలపాత పరిసర ప్రాంతాల్లో మద్యం నిషేధించినందున ఎస్సై వెంకన్న సందర్శకుల వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలతో పాటు యాత్రికుల వద్ద లభించిన మద్యం సీసాలను పోలీసులు ధ్వంసం చేశారు. జలపాతాన్ని దూరం నుంచి వీక్షించి అందాలను అస్వాదించాలని సూచించారు.

నిమజ్జన దారిలో విఘ్నాలు!

(మొదటిపేజీ తరువాయి) కొమ్మలను తొలగిస్తారు. గోదావరినదిలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తారు. ఇలా ఏటా తాత్కాలిక మరమ్మతులకు రూ.3 లక్షలు ఖర్చు చూపిస్తున్నారు. రహదారులకు శాశ్వత మరమ్మతులు చేయకుండా కంకరచూర పోసి గుంతలు పూడ్చుతున్నారు. గోదావరినదిలో అద్దెకు తీసుకువచ్చిన దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులకే కాకి లెక్కలు చూపించి సగం నిధులు మెక్కేస్తున్నారు.

శాశ్వత పనులు చేయాలి..

మున్సిపల్ నిధులు దుర్వినియోగం చేయకుండా అధికారులు నిమజ్జనానికి వారం రోజుల ముందే శాశ్వత మరమ్మతులు చేయాలి.

☛ గోదావరి పుష్కరాల సమయంలో స్థానిక రైల్వే స్టేషన్ నుంచి కాలేజీ చౌరస్తా వరకు రూ.2 కోట్లతో నిర్మించిన బీటీ రహదారి, అక్కడి నుంచి గోదావరినది తీరం వరకు రూ.7 కోట్లలో నిర్మించిన సిమెంట్ రహదారిపై అక్కడక్కడ గుంతలు పడి వర్షం నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీన్ని వెంటనే బాగు చేయాలి.

☛ మేదరివాడ, సంజీవయ్యకాలనీ, మార్కెట్ రోడ్డు, శ్రీవేంకటేశ్వర థియేటర్ రోడ్డు, రెడ్డికాలనీ, గౌతమినగర్, ఏసీసీ ఏరియా, జన్మభూమి నగర్, మార్కెట్ ఏరియా, గోపాల్‌వాడ, హమాలివాడ, అశోక్‌రోడ్డు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాలను శోభాయాత్రగా ముఖరాం చౌరస్తాకు తీసుకొస్తారు. ఆయా ప్రాంతాల నుంచి విగ్రహాలను తీసుకురావడానికి గుంతలు పడిన రహదారులను ముందుగా ప్రణాళిక ప్రకారం శాశ్వత మరమ్మతులు చేయాలి.

☛ గోదావరి తీరం నుంచి నీటి ప్రవాహం వరకు తాత్కాలిక రహదారి నిర్మించి.. వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. అద్దె దీపాలకు చెల్లించే డబ్బులతో కొత్త దీపాలను కొనుగోలు చేయొచ్చు.

☛ రామకృష్ణాపూర్, మందమర్రి తదితర ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన విగ్రహాలను వాహనాలపై మంచిర్యాలలోని బైపాస్‌రోడ్డు గుండా గూడెం గోదావరినదికి తీసుకెళ్తారు. బైపాస్‌రోడ్డులో బీటీ రహదారిపై ఏర్పడిన గుంతలను మరమ్మతులు చేయాలి.

☛ ప్రధాన రహదారుల గుండా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేసి, చెట్ల కొమ్మలు, కాలేజీ చౌరస్తాలో డివైడర్లను తొలగించాలి. మున్సిపల్ అధికారులు నిమజ్జనానికి చివరి రెండు రోజుల్లో ఆర్భాటంగా మరమ్మతులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేయకుండా ముందుగానే ప్రణాళిక ప్రకారం శాశ్వత మరమ్మతులు చేస్తే ప్రజలకు ప్రయోజకరంగా ఉంటుంది.

☛ స్థానిక గోదావరి తీరంలోని గౌతమేశ్వర ఆలయం నుంచి వాహనాల్లో గణపతి విగ్రహాలను తీసుకెళ్లడానికి తాత్కాలిక రహదారి ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు అమర్చాలి. అక్కడ రహదారి ఏర్పాటు చేయకుంటే వాహనాల టైర్లు ఇసుకలో ఇరుక్కుపోయి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి భక్తులకు ఇబ్బంది అయ్యే ప్రమాదం ఉంది. మరికొన్ని భారీ విగ్రహాలు ఇసుక దారిలో తీసుకెళ్లడానికి వీలుకాకుంటే గూడెం గోదావరినదిలో నిమజ్జనం చేస్తారు. నదిలో తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలి.



మంచిర్యాలలోని ముఖరాం చౌరస్తాలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. నిమజ్జనం రోజు వాహనాలపై ఎత్తైన విగ్రహాలను శోభాయాత్రగా తీసుకెళ్తారు. వేలాడుతున్న విద్యుత్ తీగలు, రహదారికి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని సరిచేయాలి.



మంచిర్యాల కాలేజీరోడ్డులో రహదారికి అడ్డంగా పెరిగిన చెట్టు కొమ్మలు

మూడు రోజుల్లో శాశ్వత మరమ్మతులు

-మామిడిశెట్టి వసుంధరదేవి,
పుర అధ్యక్షురాలు, మంచిర్యాల

మంచిర్యాలలో గణపతి శోభాయాత్రకు మున్సిపల్ పరంగా ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వలే చివరి రోజు తాత్కాలిక మరమ్మతులు చేయకుండా ముందుగానే శాశ్వత పనులు చేయాలని అధికారులను ఆదేశించాం. మూడు రోజుల్లో రహదారులకు శాశ్వత మరమ్మతులు చేస్తాం. చెట్ల కొమ్మలు తొలగించి గోదావరిలో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. శాంతి కమిటీ సమావేశంలోనూ పాలనాధికారి ఆర్వీ కర్ణన్ ముందుగానే మరమ్మతులు చేయాలని చెప్పారు. పురపాలక నిధులు వృథా కాకుండా చూస్తాం

‘గుర్తింపు’ పాట్లు

(మొదటిపేజీ తరువాయి) వెళ్లారు. వామపక్షాలకు చెందిన రాష్ట్ర నేతలు, విప్లవ సంఘాల జాతీయ నాయకులు సింగరేణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీఎంఎస్ తరఫున ఇప్పటి మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు గత ఎన్నికల్లో ప్రచారం చేశారు. హెచ్చెమ్మెస్ తరఫున ఎస్.వేణుగోపాలాచారి గనులపై విస్తృతంగా తిరిగి కార్మికుల్లో పట్టు సాధించడానికి ప్రయత్నించారు. గత ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ నినాదంతోపాటు, వారసత్వ ఉద్యోగాల హామీతో తెరాస అనుబంధ తెబొగకాసం మెజారిటీ కార్మికుల విశ్వాసాన్ని చూరగొంది. తెబొగకాసంకు జాతీయ వేతన కమిటీలో సభ్యత్వం లేదని, హక్కుల సాధనకు అవకాశం లేదని ఎంత చెప్పినా, కార్మికవర్గం పట్టించుకోలేదు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తమ హక్కులను పరిరక్షిస్తుందని, ప్రత్యేక తెలంగాణ సాధిస్తుందనే నమ్మకంతో గెలిపించారు.

ఈసారి ఎన్నికల్ని ప్రధాన సంఘాలన్నీ ప్రతిష్ఠాత్మంగా భావిస్తుండటంతో కోల్ బెల్ట్‌లో రాష్ట్ర, జాతీయ నాయకులతో ప్రచారం చేయించడానికి ఉన్న అవకాశాలన్నింటిని వినియోగించుకోనున్నాయి. సీపీఐ తన అనుబంధ ఏఐటీయూసీ (సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) గెలుపు కోసం రాష్ట్ర, జాతీయ నాయకులను రంగంలోకి దింపనుంది. గత ఎన్నికల్లో నారాయణ, చాడా వెంకటరెడ్డి లాంటి నేతలు ఆ సంఘం తరఫున ప్రచారం చేసి వెళ్లారు. కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న శ్రీరాంపూర్, మందమర్రి, గోదావరిఖని, భూపాలపల్లి ఏరియాలపై కార్మిక సంఘాలు ప్రధానంగా దృష్టి సారించి ప్రచారం చేపట్టనున్నాయి. సీఐటీయూ, ఐఎఫ్‌టీయూలకు చెందిన రాష్ట్ర జాతీయ నేతలు ఆ సంఘాల తరఫున ప్రచారం చేసే అవకాశం ఉంది. బీఎంఎస్ తరఫున భాజపాకు చెందిన రాష్ట్ర, జాతీయ నాయకులను రంగంలోకి దింపి ఓట్ల శాతం పెంచుకోవాలనే ఉద్దేశంతో ఉంది.

తెబొగకాసం బాధ్యతంతా ఎంపీ కవితపైనే..

తెబొగకాసంకు గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్న నిజామాబాద్ ఎంపీ కవితపైనే ఎన్నికల ప్రచార భారం మోపే అవకాశం ఉంది. సింగరేణిలోని అన్ని ఏరియాల్లో కవిత ప్రచారం చేయడంతోపాటు, ఆయా జిల్లాల పరిధిలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో తెబొగకాసం ప్రచారం చేపట్టనుంది. వారసత్వ ఉద్యోగాల విషయంలో ఎదురుదెబ్బ తగిలిన నేపథ్యంలో, కార్మిక సమస్యలపై ప్రభుత్వం తప్ప, మిగతా సంఘాలు ఏమీ చేయలేవనే సందేశం కార్మికులకు ఇవ్వడం ద్వారా మరోసారి విజయం సాధించవచ్చనే ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. వారసత్వ ఉద్యోగాలైనా, ఇతర హక్కులైనా జాతీయ సంఘాలు సాధించడం సాధ్యం కాదని రాజకీయ నాయకులతో చెప్పించి, కార్మికులను మెప్పించే వ్యూహంతో ముందుకు సాగే అవకాశాలున్నాయి.

బాసర రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్

బాసర,న్యూస్‌టుడే: రైల్వే స్వచ్ఛ పక్షోత్సవాల సందర్భంగా ఆదివారం బాసర రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆర్జీయూకేటీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు, రైల్వే ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు. ప్లాట్‌ఫాంలు, విశ్రాంతిగృహాల్లో చెత్తాను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో దక్షిణమధ్యరైల్వే ఆర్పీఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ సెంథిల్ సూరజ్‌కుమార్, నిజామాబాద్ రైల్వే ఎస్సై శంకర్, బాసర సిబ్బంది నర్సయ్య, ఆర్జీయూకేటీ సిబ్బంది శ్యాంబాబు, అధ్యాపకులు శ్రీశైలం, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ ఎమ్మెల్యేకు అవార్డు

ఖానాపూర్, న్యూస్‌టుడే: ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు శనివారం రాత్రి హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో వే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ‘ఉమన్ ఆఫ్ ది ఇయర్ ఎక్సలెన్స్’ అవార్డును అందుకొన్నారు. ఏటా వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డు అందజేస్తారు. గిరిజనుల సమస్యలపై దృష్టి పెట్టి వారి సమస్యల సాధనకు చేసిన విశేష కృషికి గానూ ఈ అవార్డును అందజేశారని రేఖానాయక్ ఎంపిక కావడం విశేషం. కాగా ఈ విషయం ‘న్యూస్‌టుడే’కు చరవాణిలో తెలిపారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని ప్రజా సమస్యల సాధనపై మరింత దృష్టి పెడతానని ఎమ్మెల్యే అన్నారు.

ముద్ద దిగదు... కడుపు నిండదు

(మొదటిపేజీ తరువాయి) లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా ఇళ్లలోనూ సన్నబియ్యంతో వండిన భోజనం మాత్రమే తింటున్నారు. అలాంటిది ఇక్కడ దొడ్డు బియ్యంతో వండిన అన్నం తినడానికి అటు చిన్నారులు.. ఇటు బాలింతలు, గర్భిణులు ఇష్టపడటం లేదు.

పక్కపక్కనే అటు సన్నబియ్యం.. ఇటు దొడ్డు బియ్యం: ప్రభుత్వం పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం సన్నరకం బియ్యం సరఫరా చేస్తోంది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతోపాటు వసతి గృహాలు, కస్తూర్బా విద్యాలయాల్లోనూ వీటిని అందిస్తుండగా కేవలం అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రం దొడ్డు రకం పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో చాలా చోట్ల పాఠశాలల ఆవరణలోనే అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. అరగంట తేడాతో మధ్యాహ్న భోజనం సమయం అందరిదీ ఒకేలా ఉంటుంది. పక్కపక్కనే ఉన్న పాఠశాలల్లో సన్నరకం బియ్యంతో వండిన భోజనం కాగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రం దొడ్డు రకం బియ్యంతో వండిన భోజనం పెడుతున్నారు.

పాఠశాలల్లో చదివే విద్యార్థులు, ఒక్క రోజుల్లో ఖర్చు చేసే బియ్యం వివరాలు

(ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి 100 గ్రాములు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ. 150 గ్రాములు అందజేస్తున్నారు. దీంతో వంట నిర్వహణకు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థికి రూ. 4.13 పైసలు, మిగతా విద్యార్థులకు రూ.6.18 అందజేస్తారు)

పాఠశాలలు	సంఖ్య	విద్యార్థుల సంఖ్య	ఖర్చు చేసే బియ్యం (క్వింటాళ్లలో)	వంట నిర్వహణ ఖర్చు (రూపాయలలో)
ప్రాథమిక పాఠశాలలు	506	24105	2410.450	99,553.65
ప్రాథమికోన్నత	96	10995	1649.250	67,949.10
ఉన్నత	108	18548	2782.200	1,14,626.64
మొత్తం	710	53,648	6841.900	2,82,129.39

ప్రభుత్వం నుంచి వచ్చే బియ్యాన్ని సరఫరా చేస్తున్నాం

రవూఫ్‌ఖాన్, జిల్లా సంక్షేమాధికారి మంచిర్యాల

ప్రభుత్వం దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండటంతో మేము వీటిని కేంద్రాలకు అందజేస్తున్నాం. పాలిష్ చేయకపోవడం వల్ల పోషకాలు ఎక్కువగా ఉంటాయని ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణి చేస్తోంది. గర్భిణులు, బాలింతలు మధ్యాహ్నభోజనానికి సరిగా రావడం లేదనే విషయం మాదృష్టికి కూడా వచ్చింది. ప్రభుత్వం దీనిపై ఆలోచిస్తోంది.

బాలింతలు, గర్భిణులు ఇష్టపడటం లేదు

ప్రసన్న కుమారి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు, ధర్మరావుపేట



మాకు దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తున్నారు. దీంతో అన్నం వండి ఆహారపట్టిక ప్రకారం కూరగాయలు, సాంబారు, పప్పు వండి పెడుతున్నాం. ప్రతిరోజు కోడి గుడ్డు ఇస్తున్నాం. దొడ్డు బియ్యంతో వండిన అన్నం కావడంతో తినడానికి చిన్నారులతో పాటు బాలింతలు, గర్భిణులు ఇష్టపడటం లేదు. వచ్చినవారికి వంట చేసి పెడుతున్నాం.

తినలేక పోతున్నాం

రజిత, గర్భిణి ధర్మరావుపేట



మాకు అంగన్‌వాడీ కేంద్రాల్లో దొడ్డు బియ్యంతో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు. దొడ్డు బియ్యంతో వండిన అన్నం తినడానికి ఇష్టం అనిపించడం లేదు. సన్నరకం బియ్యం సరఫరా చేస్తే అందరం తినగలుగుతాం.

ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు

నిర్మల్ పట్టణం : పాత పింఛన్ విధానమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా పరిధిలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛనర్ల సంఘాలతో కూడిన ఐక్య కార్యాచరణ సమితిని ఆదివారం ఏర్పాటుచేశారు. స్థానిక టీఎన్జీఓ భవనంలో నిర్వహించిన సమావేశంలో సమితి కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షునిగా వి.ప్రభాకర్, కన్వీనర్‌గా ఎం.సి.లింగన్న, బొజ్జ జనార్ధన్, ఆర్థిక కార్యదర్శిగా చందులాల్‌లు ఎంపికయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సెప్టెంబరు 1న పాలనాప్రాంగణం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, పింఛనర్లు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్, వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు చంద్రశేఖర్, జుట్టు గజేందర్, లక్ష్మిప్రసాద్‌రెడ్డి, పరమేశ్వర్, వై.సాయన్న తదితరులు పాల్గొన్నారు.

అలరించిన జాగృతి కవి సమ్మేళనం

ఆసిఫాబాద్ అర్బన్ : తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కవి సమ్మేళనం అలరించింది. జిల్లాలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన సుమారు 50 మంది కవులు తెలంగాణ సంస్కృతి, భాష, సామాజిక పరిస్థితులు, ప్రభుత్వ పథకాలు, ఆవశ్యకతలపై వచన, పద్య, గేయ కవితలు, పాటలతో అధికారులు, ప్రముఖులు, సాహితీప్రియులను ఆకట్టుకున్నారు. మహిళలు, చిన్నారులు సైతం పాల్గొని తమ కవితలను వినిపించడం ఆసక్తి గొలిపింది. జిల్లాలోని ప్రముఖ కవులు, సాహితీవేత్తలు జాగృతి సాహితీ కన్వీనర్ శ్రీరామోజు లక్ష్మీరాజయ్య, మాడుగుల భాస్కరశర్మ, నారాయణగౌడ్, మాడుగుల నారాయణమూర్తి, పెండ్యాల కిషన్‌శర్మ, గుర్రాల వెంకన్న, నల్లగొండ రమేష్, ధర్మపురి వేంకటేశ్వర్లు తమ రచనలతో వర్తమాన కవులను ఉత్సాహ పరిచారు. పాల్గొన్న జిల్లా ప్రణాళికాధికారి కృష్ణయ్య, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణనాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ పర్స చంద్రశేఖర్, అధికార ప్రతినిధి వెంకటేశ్, సాహితీ కన్వీనర్ లక్ష్మీరాజయ్య, మహిళా కన్వీనర్ పిర్సింగుల, పీఆర్వో భిక్షపతి, లలితారాణిల ఆధ్వర్యంలో కవులను ఘనంగా సత్కరించారు.

కొత్త ఆట.. విజయ బాట

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే

ఈ ఆట చాలా విచిత్రమైనది. బాలబాలికలు కలిసి ఆడతారు. బాస్కెట్‌బాల్‌ను పోలి ఉంటుంది. ప్రత్యర్థికి అందకుండా బంతిని బుట్టలో వేయాలి. బాలికలు, బాలురు ఎవరికి వారే బంతి డిఫెన్స్ చేయాలనేది ఆటలోని నిబంధన. బంతి ఎవరైనా బుట్టలో వేయొచ్చు. పదేళ్ల తర్వాత మళ్లీ జిల్లాలో అడుగు పెట్టిన ఆటను పక్షం రోజుల్లోనే నేర్చుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో గంటల తరబడి తీవ్రంగా సాధన చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన అండర్-17, 19 ఉమ్మడి జిల్లా జోనల్‌స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆట ఏదైనా ఆడే సత్తా మనదని గర్వంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆటలో రాణిస్తున్న క్రీడాకారులపై 'న్యూస్‌టుడే' స్ఫూర్తిదాయక కథనం.



- రాష్ట్రస్థాయి కార్ఫ్‌బాల్ పోటీలకు ఎంపిక
- పదేళ్ల తర్వాత మళ్లీ షురూ..

గతమెంతో ఘనం..

కార్ఫ్‌బాల్.. పదేళ్ల క్రితం ఈ ఆట జిల్లా క్రీడాభిమానులను ఎంతో కనువిందు చేసింది. ఎన్నో విజయాలు సొంతం చేసుకున్న మనది. ఇంత జనాదరణ పొందిన ఆటను అభివృద్ధి చేయడంలో కార్ఫ్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఓ. ఆర్. శర్మ, కోరెడ్డి పార్థసారథి తీవ్రంగా కృషి చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించాలని పట్టుబట్టారు. జూనియర్, సబ్-జూనియర్ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఇలా ఈ పోటీల ద్వారా ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించారు. ఇక్కడితో ఆగకుండా వివిధ ప్రాంతాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. కాలక్రమేణా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ గ్రామీణ క్రీడలు తెరపైకి రావడం, గతంలో చురుగ్గా ఉన్న క్రీడాకారులు వివిధ ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో స్థిరపడటంతో ఆట నిర్వహణ మరుగున పడింది.

✤ 2004 నుంచి 2007 వరకు వరుసగా నాలుగేళ్లు రాష్ట్రస్థాయిలో ఛాంపియన్‌గా నిలిచిన ఘనత ఆదిలాబాద్ సొంతం చేసుకుంది.

✤ జె.రాజ్‌పాల్, గోవింద్, యమునారావులు జాతీయస్థాయిలో మెరిశారు. ఎన్నో పతకాలు సాధించారు.

పదేళ్ల తర్వాత..

జిల్లాలో మళ్లీ కార్ఫ్‌బాల్ ఆట పూర్వవైభవాన్ని తీసుకురావాలని ఈ తరం [illegible] తున్న నేపథ్యంలో అదృష్టం తలుపు తట్టింది. రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య పుణ్యమా అని అండర్-17 రాష్ట్రస్థాయి కార్ఫ్‌బాల్ పోటీల నిర్వహణ బాధ్యత ఆదిలాబాద్‌కు వరించింది. దీనికి కారణం ఏ ఒక్క జిల్లా కూడా పోటీల నిర్వహణకు ఆసక్తి చూపకపోవడమే. పదేళ్ల నిరీక్షణ తర్వాత జిల్లాలో మళ్లీ కార్ఫ్‌బాల్ పోటీలు క్రీడాభిమానులకు కనువిందు చేయనున్నాయి. సెప్టెంబరు చివరివారంలో పోటీలు జిల్లా కేంద్రంలోనే జరగడం మన క్రీడాకారులకు కలిసొచ్చే అంశం. అయితే 19 ఏళ్ల విభాగం రాష్ట్రస్థాయి పోటీలు మాత్రం హైదరాబాద్‌లో జరుగుతాయి.

గతంలో మెరిసిన తార..



ఈ చిత్రంలో కనిపిస్తున్న యువకుడు జె. రాజ్‌పాల్. ఆదిలాబాద్ పిట్టలవాడకు చెందిన భారతి, బాపురావు దంపతుల కుమారుడు. తరగతి గదిలో కంటే ఎక్కువ మైదానాల్లో కాలం గడిపిన ఈయన కార్ఫ్‌బాల్ ఆట పట్ల ఆకర్షితుడయ్యారు. సీనియర్ ఆటగాళ్ల వద్ద శిక్షణ పొంది జాతీయస్థాయి వరకు ఎదిగారు. బంగారు పతకాన్ని సాధించారు. ప్రస్తుతం ఓ ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా వ్యవహరిస్తున్నారు. కార్ఫ్‌బాల్ ఆటలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

సాధించిన విజయాలివే..

◆ ఒంగోలులో సీనియర్స్ రాష్ట్రస్థాయి కార్ఫ్‌బాల్ పోటీల్లో రన్నర్‌ప్‌గా నిలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నారు.

◆ హైదరాబాద్‌లో జరిగిన సౌత్‌జోన్ కార్ఫ్‌బాల్ పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు.

◆ శ్రీకాకుళంలో జరిగిన సీనియర్స్ రాష్ట్రస్థాయి కార్ఫ్‌బాల్ పోటీల్లో పాల్గొన్నారు. ◆ కాకినాడలో జరిగిన జూనియర్స్ రాష్ట్రస్థాయి కార్ఫ్‌బాల్ జిల్లాజట్టుకు శిక్షకుడిగా వ్యవహరించారు.

రోజూ సాధన ఫలితం..



చెన్నూర్ మండలం దేవులవాడకు చెందిన రాజు, లక్ష్మీ దంపతుల కూతురు జె.మానస. ఈమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. కార్ఫ్‌బాల్ ఆట కొత్తగా ఉండటంతో వ్యాయామ ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో పదిరోజులపాటు రోజూ రెండు గంటలు సాధన చేశారు. జిల్లా, జోనల్‌స్థాయి పోటీల్లో రాణించారు. 19 ఏళ్ల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవుతానని పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్యురాలిని కావడమే తన లక్ష్యమని చెప్పారు.

రెండ్రోజుల్లోనే నేర్చుకొని..



ఆదిలాబాద్‌కు చెందిన [illegible] దంపతుల కుమారుడు వి.వంశీ. స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్లో పదోతరగతి చదువుతున్నారు. రోలర్ స్కేటింగ్, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ ఆటల్లో సాధన చేస్తారు. ఈ రెండు క్రీడాంశాల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. కార్ఫ్‌బాల్ ఆడటం చాలా సులువైంది. రెండ్రోజుల్లోనే కొత్త ఆటను నేర్చుకొని పోటీలో దిగారు. అనుభవం రీత్యా ఎక్కువ పాయింట్లు సాధించారు. 17 ఏళ్ల విభాగం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మరిన్ని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించడం, క్రీడా విభాగం కింద ఉన్నత విద్య పొందడమే లక్ష్యమని చెబుతున్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికే లక్ష్యం..



ఇంద్రవెల్లి మండలం గూడ రాంపూర్ గ్రామానికి చెందిన వెంకటి, నందల సంతానం ఎం.శివాని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నెం.1లో పదోతరగతి చదువుతున్నారు. ఈమెకు కబడ్డీ, ఖోఖో ఆటలంటే ఎంతో ఇష్టం. ఈ పోటీల్లో పలుమార్లు రాష్ట్రస్థాయిలో పాల్గొని రాణించారు. కార్ఫ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు ఆదిలాబాద్‌కు వరించడంతో ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు హరిచరణ్ విద్యార్థులను సన్నద్ధం చేశారు. రెండువారాలు సాధన చేయించారు. ఆ ఫలితంగానే శివాని జోనల్‌స్థాయిలో బాగా రాణించారు. 17 ఏళ్ల విభాగం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్రీడావిభాగంలో రాణించి డాక్టర్ అవుతానన్నారు. పేదవారికి ఉచితంగా సేవలు అందిస్తానని చెప్పారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..



నిర్మల్‌కు చెందిన శ్రీనివాస్, సరిత దంపతుల తనయురాలు ఎం.అన్విత. తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగులు. చదువుతో పాటు క్రీడల్లోనూ ఉండాలని వారు తమ కూతురును ప్రోత్సహించారు. షటిల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో ఆసక్తి ఉండటంతో ఈ ఆటల్లోనే ఎక్కువ సాధన చేశారు. కార్ఫ్‌బాల్ జోనల్, రాష్ట్రస్థాయి పోటీలు ఆదిలాబాద్‌లో ఉంటాయని తెలుసుకున్న తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయుడు అన్వితకు ఇందులో శిక్షణ ఇచ్చారు. యుట్యూబ్‌లో ఆటను చూపించారు. మైదానంలో గంటకు పైగా సాధన చేయించారు. దీంతో జోనల్‌స్థాయిలో చురుకుగా కదిలి బంతిని పలుమార్లు బుట్టలో వేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

చిత్తశుద్ధి.. హరితదీప్తి



- సొంత డబ్బులు వెచ్చించి మొక్కల కొనుగోలు
- సంరక్షణకు కృషి చేసిన వారికి ప్రోత్సాహకాలు
- ఆదర్శం.. వీరి ప్రయత్నం

తలమడుగు, న్యూస్‌టుడే

పచ్చదనం ప్రశాంత వాతావరణం కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి. మనకోసం.. పిల్లల భవిష్యత్తు కోసం అందరం కలిసి అవకాశమున్న ప్రాంగణాలను ఉపయోగకర మొక్కలతో నింపాలి. వీధులు, ఆలయాలు, పాఠశాలల్లో నాటేందుకు కృషిచేయాలి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమలో ఉన్న తపనకు తోడు పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు తలమడుగు మండలంలోని ఆయా గ్రామాలకు చెందినవారు. మొక్కలు పంపిణీ చేసి నాటించేలా చూస్తున్నారు. వాటిని పెంచేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. అందుకు నగదును సైతం బహుమతులుగా అందజేస్తున్నారు. మొక్కలపై ఉన్న ఇష్టాన్ని, పచ్చదనంపై ఉన్న మమకారాన్ని ఆచరణలో చూపిస్తున్నారు. పచ్చదనం పెంపునకు కృషి చేస్తున్న పర్యావరణ ప్రియులపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న స్ఫూర్తిదాయక కథనం.

పచ్చదనంపై పట్టుదలతో

పచ్చదనం కోసం పాటుపడే సర్పంచి వెల్మ నారాయణరెడ్డిది తలమడుగు మండలం కజ్జర్ల గ్రామం. తన గ్రామాన్ని పచ్చదనంతో నింపాలనుకున్నారు. సొంత డబ్బులతో 2000 మొక్కలను తీసుకొచ్చి గ్రామస్థులకు పంపిణీ చేశారు. పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేశారు. వాటి సంరక్షణ బాధ్యతలు చేపడితే నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తామని ప్రకటించారు. గ్రామశివారు నుంచి ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టారు. ఆలయాలు, పాఠశాలలో వందలాది మొక్కలు నాటించారు.



పర్యావరణంపై చైతన్యం కోసం

-నారాయణరెడ్డి

పర్యావరణంపై ప్రజలను చైతన్యం చేసేందుకు గ్రామంలో మొక్కలు ఉచితంగా పంపిణీ చేశా. చెట్లు లేకపోవడం వల్ల కలిగే నష్టాలు తెలుసు. గ్రామం పచ్చదనంతో నిండిపోవాలని మొక్కలు నాటడం మొదలుపెట్టాం. గ్రామస్థులు, యువకులు సహకరించారు. దీంతో మొక్కలు పంపిణీ చేశా. వాటి సంరక్షణకు కృషిచేస్తున్నారు.



కజ్జర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచి నారాయణరెడ్డి



సాయిలింగి ఆశ్రమానికి అనుకొని ఉన్న రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు

ఈ అశోకుడిది అదే దారి



ఈయన పేరు దెబ్బటి అశోక్ తలమడుగు మండలం సాయిలింగి గ్రామం. అశోకచక్రవర్తి రహదారికి ఇరువైపులా మొక్కలు నాటించినట్లే. . ఈ సామాన్య ఉద్యోగి అశోకుడు పచ్చదనం కోసం వందల మొక్కలు నాటించారు. తాను ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాన్ని మొక్కలతో నింపేశారు. ఆవరణ పచ్చదనంతో ఉండాలనే ఆలోచనతో వేల మొక్కలు నాటారు. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా పెద్దగా అవుతున్నాయి. ఆశ్రమంలో ఉండే వృద్ధులు ప్రశాంత వాతావరణం ఉండాలనే ఆలోచనతో వీటిని నాటారు. దీంతో పాటు రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఇందులో పండ్లు, ఔషధ మొక్కలు ఉన్నాయి. వీటి సంరక్షణకు ప్రత్యేకంగా ఇద్దరు వ్యక్తులను నియమించారు. అశోక్‌తో పాటు వృద్ధులూ మొక్కల సంరక్షణ చేపడుతున్నారు.

ప్రశాంతమైన వాతావరణానికి: అశోక్

ఆదరణకు నోచుకోని వృద్ధులు ప్రశాంతంగా గడపడానికి పచ్చదనం అవసరం. ప్రశాంత వాతావరణం ఉంటే వృద్ధులు మరింత ఉల్లాసంగా గడుపుతారు. అందుకే వృద్ధాశ్రమ ఆవరణ మొత్తం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతో వందలాది మొక్కలు నాటాం. గ్రామస్థులు, వృద్ధులు, అందరి సహకారం వల్ల ఇప్పుడు సత్ఫలితాలు వస్తున్నాయి.

మొక్క మొక్కకూ లెక్కుంది

తలమడుగు మండలం బరంపూర్ గ్రామానికి చెందిన ముడుపు భూమారెడ్డికి మొక్కలు, పచ్చదనం అంటే మమకారం. చిన్నతనంలో నాటిన మొక్కలు నేడు నీడను ఇస్తున్నాయి. ఇప్పటితరం ఈ విషయంలో శ్రద్ధ పెట్టకపోవడం గమనించారు. ప్రతి ఇంటికి ఓ మొక్క నాటించాలని తపించారు. అనుకున్నదే తడవుగా ఆచరణలో పెట్టారు. తన సొంతడబ్బులతో మొక్కలను కొనుగోలు చేసి పాఠశాలలోని విద్యార్థులకు, గ్రామంలోని పలు కాలనీలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కో మొక్కను బతికిస్తే ఒక్కో విద్యార్థికి నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తామని ప్రకటించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తన సొంత డబ్బులతో 300 మొక్కలను పంపిణీ చేశారు. వాటి సంరక్షణకు కంచెను సైతం ఏర్పాటుచేశారు. పాఠశాలలోని మొక్కలను సంరక్షిస్తే ప్రతి మొక్కకు రూ.50 చొప్పున రూ. 15000 ఇస్తున్నారు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకు: భూమారెడ్డి



విద్యార్థుల్లో మొక్కల పెంపకంపై ఆలోచనలు రేకెత్తించి ప్రతిఒక్కరితో ఇంటింటా మొక్కలు నాటించారు. నాటితే సరిపోదు. వాటిని సంరక్షించాలనే ఉద్దేశంతో నగదు ప్రోత్సాహకం ఇస్తున్నా. ఈ ప్రయత్నం ఫలిస్తుందని భావిస్తున్నా.



బరంపూర్ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీచేస్తున్న భూమారెడ్డి

కస్తూర్బాలు.. కంటిరెప్పలు!

- నిరుపేద బాలికలకు వరంలా మారిన విద్యాలయాలు
- బడిమానేసిన పిల్లలకు భరోసా

మారుమూల గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక... దూరప్రాంతాలకు పంపించలేక ఆడపిల్లలకు రాయడం, చదవడం వస్తే చాలనే ఉద్దేశంతో ఉన్నంతలోనే చదివించడం వల్ల చాలా మంది బాలికలు కనీసం పదో తరగతి చదువులకు నోచుకోవడం లేదు. ఆర్థిక స్థోమత లేక కొన్ని చోట్ల ఆడపిల్లలు బడి బయటే ఉంటున్నారు. కుటుంబ యజమాని మరణించడం లేదా పోషించేవారు లేక కొందరు... గిరిజన గూడాల్లో అయితే ఆడపిల్లలకు చదువేందుకు అనే భావనతో మరికొందరు ఇలా పలు చోట్ల ఆడపిల్లలు కనీసం పదో తరగతి కూడా చదవలేకపోతున్నారు. బడికి వెళ్లి చదువుకోవాలనే కోరిక ఉన్నా పరిస్థితులు అనుకూలించక ఇంటి వద్ద తల్లిదండ్రులకు కూలీ పనుల్లో సహాయం చేస్తూ.. బీడీలు చుడుతూ కుటుంబపోషణలో పాలుపంచుకుంటున్నారు. ఇలాంటి వారిని అక్కున చేర్చుకుంటూ మేమున్నాం అంటూ భరోసా ఇస్తూ బడిమానేసిన.. బడికి వెళ్లలేని బాలికలకు వరంగా నిలుస్తున్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల గురించి 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

దండేపల్లి, న్యూస్‌టుడే

గ్రామాల్లో విద్యా వసతి లేకపోయి బడికి వెళ్లలేని, మధ్యలో మానేసిన బాలికలకు ఉన్నత విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాలోని 69 మండలాల్లోనూ మండలానికి ఒకటి చొప్పున 69 విద్యాలయాలను ఏర్పాటు చేసింది. గతేడాది వరకు 52 విద్యాలయాలు ఉండగా జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కొత్తగా 17 మండలాలు ఏర్పాటు చేయడంతో ఈవిద్యా సంవత్సరం నుంచి వీటిలోనూ ప్రారంభించారు. మొత్తం 10,602 మంది బాలికలు వీటిల్లో చదువుకుంటున్నారు.



సకల సదుపాయాలు..

జిల్లాలోని అన్ని కస్తూర్బా విద్యాలయాలకు అధునాతన భవనాలు నిర్మించారు. తరగతి గదులతో పాటు ఉండేందుకు ప్రత్యేక గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, వంటశాల, గ్రంథాలయం, ప్రయోగశాల, కంప్యూటర్ గది ఇలా అన్ని వసతులు కల్పించారు. ప్రతి బాలికకు రెండు జతల దుస్తులు, పుస్తకాలు, నోట్ పుస్తకాలు విద్యాసంవత్సరం ఆరంభంలోనే అందజేస్తారు. దీంతో పాటు కాస్మోటిక్ ఛార్జీల కింద ఒక్కో బాలికకు నెలకు రూ.100 చెల్లిస్తున్నారు. భోజనం, ఇతర సదుపాయాల కోసం ప్రభుత్వం నెలకు రూ.1000 ఖర్చు చేస్తోంది. ప్రతి సబ్జెక్టు బోధించడానికి ఉపాధ్యాయులను (సీఆర్టీలు), వ్యాయామ ఉపాధ్యాయులను నియమించారు. వీరి పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారి ఉంటారు. విద్యార్థుల ఆరోగ్యం, బాగోగులను చూసుకోవడానికి 24 గంటల పాటు ఒక ఏఎన్ఎం అందుబాటులో ఉంటారు. విద్యార్థులందరికీ ప్రతి రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనం అందజేస్తారు. వారానికోసారి మాంసాహారం, ఐదు రోజులు కోడిగుడ్డు అందజేస్తారు. వీటితో పాటు సాయంత్రం పల్లీపట్టీలు, బిస్కట్లు, గుడాలు, ఇతర స్నాక్స్, ఉదయం, సాయంత్రం వేళల్లో పాలు లేదా బూస్ట్ ఇస్తారు.



ప్రార్థన చేస్తున్న బాలికలు

క్రమశిక్షణతో కూడిన చదువు..

ఉదయం నుంచి రాత్రి వరకు పాఠాలు నేర్చుకోవడంతో పాటు రాత్రి వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి చదివిస్తారు. నిత్యం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4.30 గంటల వరకు తరగతులు ఉంటాయి. ఆ తర్వాత సాయంత్రం 7 నుంచి ప్రత్యేక తరగతులు, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన ఉంటుంది. చదువుతో పాటు ప్రతీరోజు కంప్యూటర్ తరగతులు నిర్వహిస్తున్నారు. నిత్యం రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చిన సమయసారిణి ప్రకారం దృశ్యశ్రవణ తరగతులు నిర్వహిస్తున్నారు.



దృశ్యశ్రవణ ద్వారా పాఠాలు వింటున్న బాలికలు

గతేడాది పదో తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణులై వివిధ కళాశాలల్లో ఇప్పటికి 625 మంది చేరి ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారు. స్థానిక జూనియర్ కళాశాలల్లో చేరడమే కాకుండా ఏటా కార్పొరేట్ కళాశాలల్లో ప్రభుత్వం చేర్పిస్తోంది.

చదివించేవారు లేక కస్తూర్బాలో చేరి..



దండేపల్లి కస్తూర్బా విద్యాలయంలో చదువుతున్న ఈ బాలిక పేరు అనూష. ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతోంది. స్వగ్రామం కడెం మండలం నవాబ్‌పేట. నాలుగో తరగతిలో ఉన్నప్పుడు అమ్మ లత, ఆ తర్వాత నాన్న శంకర్ చనిపోయారు. దీంతో రెండేళ్లుగా చదువు మానేసి ఇంటి వద్దనే ఉంటున్నారు. చుట్టు పక్కల ఉన్న తెలిసిన వారు ఈమెను దండేపల్లిలోని కస్తూర్బా విద్యాలయంలో మూడేళ్ల కిందట ఆరో తరగతిలో చేర్చారు. అప్పటి నుంచి ఇక్కడే చదువుకొంటుంది. ఏటా విద్యాలయం ప్రారంభం కాగానే ఇక్కడికి చేరుకుని చక్కగా చదువుకొంటుంది. తనకు తల్లిదండ్రులు లేకున్నా కస్తూర్బా విద్యాలయం ఉండటం వల్లే తాను అందరితో కలిసి చదువుకోలుగుతున్నాను అని చెబుతోంది.

తల్లిదండ్రుల మృతితో..



మంచిర్యాల కస్తూర్బా విద్యాలయంలో చదువుతున్న ఈ బాలిక పేరు జ్యోష్ణ. మంచిర్యాలకు చెందిన ఈ బాలిక ప్రస్తుతం ఆరో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు సరిత, సతీష్ ఇద్దరు చనిపోవడంతో బడి మానివేసింది. ఈక్రమంలో ఈఏడాది ఈమెను సమీప బంధువులు కస్తూర్బాలో ఆరో తరగతిలో చేర్పగా అందరితో కలిసి చదువుకొంటుంది.

ఇన్‌స్పైర్‌లో ప్రతిభ



విద్యార్థులను చదువులోనూ తీర్చిదిద్దడమే కాకుండా శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం, సైన్స్ పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు పాఠశాలలో పలు ప్రయోగాలు చేసి విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పిస్తున్నారు. ఏటా జిల్లాలో నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్ మేళాలో విద్యార్థులు పాల్గొంటూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవుతున్నారు. గతంలో మంచిర్యాల, ఆదిలాబాద్‌లో జరిగిన మేళాలో పలువురు బాలికలు విజ్ఞాన ప్రదర్శనలు ఇచ్చారు.

ఆటల్లోనూ ముందే..



దండేపల్లి కస్తూర్బా విద్యాలయానికి చెందిన ముగ్గురు బాలికలు అంజలి, మానస, శిరీష వీరు ముగ్గురు గతేడాది ఉట్నూరులో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన క్రీడలు, అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హైజంప్, లాంగ్‌జంప్ పోటీల్లో పాల్గొని ఉమ్మడి జిల్లా ఛాంపియన్‌గా ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

బాలికలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నాం



స్వప్న, ప్రత్యేక అధికారి, మంచిర్యాల

కస్తూర్బాల్లో చదివే బాలికలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిని నిత్యం చూసుకుంటున్నాం. బడికి వెళ్లలేని, మానేసిన బాలికలకు కస్తూర్బా విద్యాలయం అండగా నిలుస్తోంది. బాలికలు అనారోగ్యానికి గురైనా మరే ఇబ్బంది పడ్డా మేము దగ్గరే ఉండి తల్లిదండ్రులు లేని లోటు లేకుండా చూసుకుంటున్నాం.

అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి



లక్ష్మి, ఉపాధ్యాయురాలు దండేపల్లి

విద్యార్థులకు చదువు చెప్పడమే కాకుండా ఆటలు, సహపాఠ్యాంశాలపై అవగాహన కలిస్తున్నాం. ప్రత్యేక అధికారితో పాటు ఉపాధ్యాయులందరం ప్రతి బాలికపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని వారు అన్ని రంగాల్లో రాణించేలా చూస్తున్నాం. గతంతో పోలిస్తే విద్యార్థినుల సంఖ్య పెరుగుతోంది.

సద్వినియోగం చేసుకోవాలి

డా.రవికాంత్ జిల్లా విద్యాధికారి

గతంలో కస్తూర్బా విద్యాలయాలకు వసతులు అంతంతమాత్రమే ఉండేవి. ఇప్పుడు అధునాతన భవనాలతో పాటు పాఠశాలల్లోనూ అన్ని సదుపాయాలు సమకూర్చాం. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఆర్థిక స్థోమత లేక, బడి సౌకర్యం లేక పిల్లలను బడికి పంపించలేని పేద పిల్లలకు కస్తూర్బా విద్యాలయాలు ఒక వరం. తల్లిదండ్రులు లేక అనాథలైన పిల్లలు, ఇతర కారణాలతో బడికి దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించి విద్యను అందించేలా కృషి చేస్తున్నాం.



ఆ 'ఎత్తు' తగ్గాలి.. ఈ కడుపు నిండాలి..!!

బతుకు బండి సాఫీగా సాగాలంటే ఏదో ఒక పని చేసుకోవాలి. కష్టమో నష్టమో ముందుకెళ్తేనే కడుపు నిండుతుంది. ఉపాధి కోసం వీరు మధ్యప్రదేశ్ నుంచి వచ్చారు. నిర్మల్లో తాత్కాలిక స్థావరం ఏర్పాటు చేసుకొని ద్విచక్రవాహనంపై ఇదిగో ఇలా ఎత్తుగా కుర్చీలు కట్టుకొని రోజుకో గ్రామం తిరుగుతున్నారు. వీరి కుటుంబం కడుపునిండాలంటే బండి వెనక ఆ ఎత్తు తగ్గేలా వ్యాపారం సాగాలి. రోజు 50 కుర్చీల దాకా అమ్ముతామని ఊళ్లో ఉపాధి లేక ఇంత దూరం వచ్చినట్లు వారు చెప్పారు.

-న్యూస్‌టుడే, మామడ



సింగరేణి స్థలాల్లోని నివాసాలకు పట్టాలివ్వాలి

● మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు

సీసీసీ(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి స్థలాల్లో ఏర్పాటుచేసుకున్న నివాస స్థలాలకు పట్టాలివ్వాలని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం సీసీసీలో 'గడప గడపకు కాంగ్రెస్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆర్కే-5 కాలనీ, గాంధీనగర్, లక్ష్మి నగర్, ప్రశాంత్ నగర్‌లలో ఇంటింటికి తిరుగుతూ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీసీసీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికులు, కార్మికేతరులు ఇళ్లు నిర్మించుకొని చాలా ఏళ్లుగా నివాసముంటున్నారన్నారు. వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ఎన్నికల సందర్భంగా తెరాస ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. తెలంగాణ ప్రజలకు తెరాసపై నమ్మకం పోయిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు వారు ఆశగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సింగరేణి ప్రాంతాల్లోని నివాసాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేలా తమవంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు, ప్రేంసాగర్‌రావు సతీమణి సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.కమలాకర్‌రావు, సయ్యద్‌ఖాసీం, కనపర్తి బాపురావు, కోండ్ర లింగయ్య, రౌతు రజిత శ్రీనివాస్, ఎండీ ఖలీద్, బాకం నగేష్, యశోద, పెంచాల వేణు, జె.శంకర్‌రావు, రాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సీసీసీలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు

కార్మికులు ఆదరిస్తే వారసత్వ ఉద్యోగాలు తీసుకొస్తాం

మందమర్రి: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతనే వారసత్వ ఉద్యోగాలపై స్పష్టత వస్తుందని, కార్మికులు తమ సంఘాన్ని ఎన్నికల్లో ఆదరిస్తే ఉద్యోగాల పునరుద్ధరణ చేయిస్తామని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ హామీ ఇచ్చారు. ఆదివారం మందమర్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమ సంఘం ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. ఐదు సంవత్సరాల పాటు గుర్తింపు సంఘంగా కొనసాగిన తెబొగకాసం కార్మికులకు చేసింది ఏదీ లేదన్నారు. కార్మికుల ఓట్లు దండుకొని గుర్తింపు సంఘంగా కొనసాగిన తెబొగకాసం, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీలు అధికారంలో ఉన్నప్పటికీ కార్మికుల హక్కుల కోసం కృషి చేయలేదని ఆరోపించారు. తెబొగకాసంకు అధికార పార్టీ అండ ఉన్నప్పటికి ఐదు సంవత్సరాల కాలంలో పైరవీలు, పదవుల కోసమే సంఘం నాయకులు గ్రూపు తగాదాలలో కాలం వెల్లబుచ్చారని పేర్కొన్నారు. ఏఐటీయూసీ హయంలో కార్మికులు అనేక హక్కులు పోయాయని ఆరోపించారు. ఐఎన్టీయూసీ ప్రభావం లేదని.. తమతో కలిసివచ్చే విప్లవకార్మిక సంఘాలతో ఎన్నికల్లో బరిలో దిగుతామన్నారు. సింగరేణి క్వార్టర్లను పోలీసులకు అప్పగించడంతో కార్మికులు అద్దె గృహాల్లో ఉంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసం తెబొగకాసం.. అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలను గనులపై తిప్పేందుకు చేస్తున్న ప్రయత్నాలను కార్మికులు నమ్మరని చెప్పారు. మెరుగైన పదో వేతనఒప్పందం కోసం తమ సంఘం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, కేంద్ర కార్యదర్శి జీవన్‌జోయల్, బ్రాంచి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్, అల్తాఫ్, సెగ్యం శ్రీనివాస్, నారాయణ, చంద్రమోహన్, పిట్ కార్యదర్శులు, ఏరియా నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

రాజ్యపురస్కారానికి పట్టుదలతో సాధన చేయాలి

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి సంస్థ స్కౌట్ ఉద్యమానికి ఎంతో తోడ్పాటునందిస్తుందని జీఎం విజయ్‌పాల్‌రెడ్డి వెల్లడించారు. గోదావరిఖని బడెన్‌పావెల్ పార్కులో భారత స్కౌట్, గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృతీయ సోపాన్ పరీక్ష శిబిరం ఆదివారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా స్కౌట్ ఉద్యమానికి సింగరేణి సహకారం అందిస్తుందన్నారు. సింగరేణి ప్రోత్సాహం ద్వారానే రాష్ట్రపతి అవార్డులు అందుకుంటున్నారని, ఈసారి రాజ్య పురస్కారానికి ఎంపికయ్యేందుకు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గుర్తింపు సంఘం వైఫల్యంతో కార్మికులపై పనిభారం

● ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణిలో తెబొగకాసం గుర్తింపు సంఘంగా వైఫల్యం చెందడం వల్లనే కార్మికులపై పనిభారం పెరిగిందని ఏఐటీయూసీ సింగరేణి విభాగం ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం ఎస్సార్పీ-1 గని ఏఐటీయూసీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కార్మికుల ఓట్లతో గెలుపొందిన తెబొగకాసం అధికారంలోకి వచ్చిన తర్వాత యాజమాన్యానికి, ప్రభుత్వానికి తొత్తుగా మారిందన్నారు. దీంతో కార్మికులపై పనిభారం, అధికారుల వేధింపులు పెరిగాయన్నారు. కంపెనీలో వారసత్వ ఉద్యోగాల కోసం జాతీయ సంఘాలు సమ్మెకు పిలుపునిస్తే దాన్ని తెబొగకాసం విఫలం చేసి కార్మిక ద్రోహిగా మిగిలిందని మండిపడ్డారు. ఈ నెల 31న వేతన సంఘం చర్చల్లో వేతన ఒప్పందం జరగకపోతే జాతీయ సంఘాలు సమ్మెలోకి వెళ్తాయని ఆయన పేర్కొన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ సాధించిన వాస్తవ లాభాలను యాజమాన్యం ప్రకటించి అందులో 30 శాతం వాటాను కార్మికలకు ఇవ్వాలన్నారు. మొదటి నుంచి కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, వచ్చే ఎన్నికల్లో కార్మికులు తమ సంఘాన్ని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఎస్సార్పీ-1 గనికి చెందిన పలువురు కార్మికులు సీతారామయ్య సమక్షంలో ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ఎస్సార్పీ-1 ఏఐటీయూసీ పిట్ కార్యదర్శిగా దాడి రాజయ్య, సహాయ పిట్ కార్యదర్శిగా గాజుల యాదగిరి, అదనపు పిట్ కార్యదర్శిగా పోసారపు రాజయ్యలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, కలవేన కుమారస్వామి, బ్రాంచి కార్యదర్శి ఎస్కే బాజీసైదా, నాయకులు ఎం.కొమురయ్య, వేణుమాదవ్, రాజయ్య, యాదగిరి, పరుశురాములు, రామస్వామి, రాయలింగు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ ఉద్యోగాలతో మభ్యపెట్టిన తెబొగకాసం

మందమర్రి: సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన వెంటనే వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరిస్తామని కార్మికులకు ఇచ్చిన హామీ ఏమైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య తెబొగకాసం నాయకులను ప్రశ్నించారు. ఆదివారం మందమర్రిలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా తెబొగకాసం నుంచి పలువురు ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలువగానే తొలి సంతకం వారసత్వ ఉద్యోగాల ఒప్పందంపైనే పెడతామని కార్మికులను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచిన తెబొగకాసం నాయకులు వారి పదవీకాలం పూర్తయినా ఎందుకు సాధించలేకపోయారని ప్రశ్నించారు. తెలంగాణ సాధించగానే సింగరేణిలో నూతన బొగ్గు గనులను ప్రారంభించి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మూడేళ్లలో ఏ ఒక్క భూగర్భగనినైనా ప్రారంభించారా...? అని ప్రశ్నించారు. వారసత్వ ఉద్యోగాల సాధన కోసం ఐదు జాతీయ కార్మిక సంఘాలు సమ్మెకు పూనుకుంటే యాజమాన్యం పక్షాన చేరిన తెబొగకాసం కుట్రపూరితంగా సమ్మె విచ్ఛినానికి పాల్పడి కార్మికవర్గానికి ద్రోహం చేశారన్నారు. పోరాటాల చరిత్ర గల ఏఐటీయూసీని రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించినట్లయితే కార్మికులకు అండగా ఉంటామని సీతారామయ్య భరోసా ఇచ్చారు. లాభాల బోనస్, దీపావళీ బోనస్, లాభాల వాటా, బదిలీ వర్కరు చనిపోయిన...అన్‌ఫిట్ అయిన ఉద్యోగం దొరకడం, ఎస్డీఎల్ ఆపరేటర్లకు కేటగిరి, మైనింగ్ సిబ్బందికి అదనంగా రాఘునాథ్‌రెడ్డి అవార్డు ద్వారా ఇంక్రిమెంటు ఇప్పించడం తదితర డిమాండ్లను ఏఐటీయూసీ మాత్రమే సాధించిందన్నారు. మెరుగైన పదో వేతన ఒప్పందానికి తమ సంఘం కృషి చేస్తుందన్నారు. కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేసే ఏఐటీయూసీలో చేరేందుకు తెబొగకాసం నాయకులు రావడం శుభపరిణామన్నారు



తెబొగకాసం నుంచి ఏఐటీయూసీలో చేరుతున్న నాయకులకు యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న వాసిరెడ్డి సీతారామయ్య, భానుదాస్ తదితరులు

తెబొగకాసం నుంచి ఏఐటీయూసీలో చేరిన నాయకులు

మందమర్రి ఏరియాలోని కె.కె-5 గనిలో పని చేసే తెబొగకాసం నాయకులు, కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ) కేంద్ర సంయుక్త కార్యదర్శిగా పనిచేసి తెబొగకాసంలో కొనసాగుతున్న కార్మికనాయకులు కంది శ్రీనివాస్, గతంలో ఏఐటీయూసీలో బ్రాంచి ఉపాధ్యక్షుడిగా కొనసాగి తెబొగకాసంలో చేరిన బొంతు ప్రసాద్ తిరిగి తమ మద్దతుదారులతో కలిసి వాసిరెడ్డి సీతారామయ్య సమక్షంలో ఏఐటీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో సంఘం కేంద్ర కార్యదర్శి పి.భానుదాస్, బ్రాంచి కార్యదర్శి సలెంద్ర సత్యనారాయణ, సహా కార్యదర్శి భీమనాధుని సుదర్శనం, సోమిశెట్టి రాజేశం, పిట్ కార్యదర్శులు అంకతి సాయిలు, వై.రాయమల్లు, డి.మనోహర్, ఎం.వెంకటస్వామి, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఒంటరిగానే హెచ్‌ఎంఎస్ పోటీ

గోదావరిఖని: సింగరేణి ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ సంఘం నాయకులు సత్తయ్య వెల్లడించారు. కొంతమంది తమ యూనియన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇతర సంఘాలతో కలిసి పోటీ చేస్తున్నట్లు వస్తున్న ప్రచారాన్ని ఖండించారు. సింగరేణి ఎన్నికల్లో ఏ సంఘంతో పొత్తు లేకుండా ఒంటరిగానే బరిలో దిగుతామని వెల్లడించారు.

ఆర్కే-1ఏ గనిలో అదుపులోకి వచ్చిన విషవాయువు

పనిస్థలంలో శాశ్వత గోడల నిర్మాణం ✶ కొనసాగుతున్న రెస్క్యూ సేవలు

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: మందమర్రి ఏరియాలోని ఆర్కే-1ఏ గనిలో వెలువడిన విషవాయువు అదుపులోకి వచ్చింది. విషవాయువు వెలువడిన భూగర్భ గనిలోని పనిస్థలంలో శాశ్వత గోడలు నిర్మించడంతో అదుపులోకి వచ్చినట్లు గని అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మూడో షిఫ్టు చివరిలో గనిలోని 3ఎస్6 ప్యానల్, మూడో సీము, 24 రేస్ ఆఫ్ 14 లెవల్ సౌత్ వద్ద ప్రమాదకరమైన కార్బన్‌మోనాక్సైడ్ (తెల్లగ్యాస్) వెలువడిన విషయం తెలిసిందే. శనివారం నుంచి సింగరేణి రెస్క్యూ విభాగం, సేఫ్టీ విభాగం కార్మికులు నియంత్రణకు చర్యలు చేపట్టగా ఆదివారం తెల్లవారుజామున గ్యాస్‌ను అదుపులోకి తీసుకొచ్చారు. సుమారు 500 పీపీఎం పైగా విషవాయువుల సామర్థ్యం గుర్తించగా రెండు రోజుల పాటు నియంత్రణ కోసం చేపట్టిన చర్యలతో 100 నుంచి 150 పీపీఎం వరకు సామర్థ్యం తగ్గినట్లు తెలుస్తోంది. మరో నాలుగు రోజుల పాటు సంబంధిత ప్రాంతంలో విషవాయువు సామర్థ్యం తీరుతెన్నులపై పర్యవేక్షణ చేయనున్నారు. మరోవైపు ప్రతి గంట ఒకసారి విషవాయువు వెలువడిన ప్రాంతం నుంచి గ్యాస్ నమునాలను సేకరించి గోదావరిఖనిలోని పరీక్ష కేంద్రానికి పంపిస్తున్నారు. 4 మీటర్ల వెడల్పు, 2 మీటర్ల ఎత్తున భూగర్భగనిలోని సంబంధిత ప్రాంతంలో ఏడు గోడలను నిర్మించారు. మరోవైపు శాంపిల్‌పైపులను ఏర్పాటు చేసి అక్కడి నుంచి నమునాలను సేకరిస్తున్నారు. విషవాయువు వెలువడిన ప్రాంతంలో సుమారుగా 7 వేల టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడి నుంచి రోజుకు 200 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తున్నారు. విషవాయువు వెలువడంతో ఆ ప్రాంతం నుంచి బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. మందమర్రి, రామగుండం సింగరేణి రెస్క్యూ స్టేషన్లకు చెందిన సుమారు 75 మంది రెస్క్యూ సభ్యులు విషవాయువు నియంత్రణ పనుల్లో పాల్గొన్నారు. సింగరేణి రెస్క్యూ సూపరింటిండెంట్ సలీం ఆధ్వర్యంలో మందమర్రి స్టేషన్ ఇన్చార్జి జక్కారెడ్డి నేతృత్వంలో పనులు సాగాయి.



విషవాయువు నియంత్రణ పనుల్లో పాల్గొని వస్తున్న రెస్క్యూ సభ్యులు

గనిలో దిగిన డీడీఎంఎస్

విషవాయువు వెలువడిన ఆర్కే-1ఏ గని భూగర్భ ప్రాంతాన్ని డీడీఎంఎస్ రాజీవ్‌కృష్ణాకుమార్ పరిశీలించారు. మరోవైపు మందమర్రి ఏరియా సింగరేణి జీఎం ఎం.రాఘవులు, ఏరియా ఏస్వోటూజీఎం కె.వెంకటేశ్వర్లు, ఏజంట్లు కుమారస్వామి, నాగేశ్వర్‌రావు, ఏజీఎం మూర్తి, గని మేనేజర్ సీహెచ్.కృష్ణారావులు రెండు రోజులుగా విషవాయువు వెలువడిన పనిస్థలాల్లో నియంత్రణ కోసం చేస్తున్న పనులను పరిశీలిస్తూ అవసరమైన ఆదేశాలను జారీ చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితులపై గని కార్యాలయంలో సమీక్షలు జరిపారు.

కార్మికవాడల్లో ఘనంగా విఘ్నేశ్వరుడికి పూజలు

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి కార్మికవాడల్లో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం పట్టణంలోని వివిధ మండపాల్లో విఘ్నేశ్వరుడికి కార్మిక, కార్మికేతర కుటుంబాలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు మండపాల ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కొన్ని చోట్ల ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్యాతన్‌పల్లి, తిమ్మాపూర్ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో వేడుకలు ఘనంగా సాగుతున్నాయి.





గద్దెరాగడిలోని జర్నలిస్టుకాలనీలో చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక మండపం; రామకృష్ణాపూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

సత్య గణేశుడు...

పర్యావరణ హితమే చవితి పరమార్థం ✤ ఆదర్శం.. పాలజ్ గ్రామం..



పాలజ్ గ్రామంలో కొలువుదీరే కర్ర వినాయకుడు

నిర్మల్-కుభీరు, న్యూస్‌టుడే

వాడవాడలా, గ్రామగ్రామాన తమకు తోచినరీతిలో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు భక్తిశ్రద్ధలతలో పూజలు నిర్వహిస్తుంటారు. భారీ ఊరేగింపుతో విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటారు. అయితే పవిత్రమైన ఈ క్రతువు పూర్తయ్యేక్రమంలో పర్యావరణహితంపై ఎవరూ దృష్టిసారించడం లేదు. విగ్రహాల ప్రతిష్ఠాపనలో పోటీపడుతున్న భక్తులు ఒకరికి మించి భారీ విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రసాయనరంగులతో తయారవుతున్న విగ్రహాలపైనే ఆసక్తి చూపుతున్నారు. ఫలితంగా మనకు తెలియకుండానే జలచరాల ఉనికిని దెబ్బతీయడంతో పాటు ప్రకృతికి విఘాతం కల్గించిన వారం అవుతున్నాం. అందుకే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించుకోవాలి. కుభీరు మండలం నిగ్వ గ్రామానికి సమీపంలోని పాలజ్ గ్రామంలో కర్ర వినాయకుడిని కొలుస్తారు. కర్రతో తయారుచేసిన వినాయకుడిని పూజిస్తే మోక్షం లభిస్తుందని, అనుకున్న కోరికలన్నీ నెరవేరుతాయనేది భక్తుల నమ్మకం. ఈ గ్రామంలో ఒకే విగ్రహాన్ని పూజించడం ప్రత్యేకత. అందుకే ఈ గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 'న్యూస్‌టుడే' కథనం.

69 ఏళ్లుగా...



పూజలు చేస్తున్న భక్తులు

కుభీరు మండలం నిగ్వ గ్రామానికి 4 కిలోమీటర్ల దూరంలో పాలజ్ గ్రామం ఉంది. ఈ గ్రామంలో పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర పరిధిలో ఉన్నా మాట తీరు, సంస్కృతి, సాంప్రదాయాలు, బంధుత్వాలు, ఇలా అన్ని సంబంధాలు మన ప్రాంతంతోనే ముడిపడి ఉంటాయి. చూడటానికి చిన్న గ్రామమైనా వినాయక చవితి వచ్చిందంటే ఊరంతా పండగే. 11 రోజులు మద్యం, మాంసాహారం ముట్టుకోరు. ప్రత్యేక వినాయక దీక్షలు చేపడ్తారు. కారణం.. ఇక్కడ ఊరుఊరంతా కర్ర వినాయకుడిని భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. కోరిన కోర్కెలు తీర్చే సత్యగణేశునిగా పేరున్న ఈ వినాయకునికి దర్శించుకునేందుకు నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. అయితే 1948లో గ్రామంలో అంటువ్యాధులు ప్రబలి 30 మందికిపైగా మరణించారు. ఆ సమయంలోనే వినాయక చవితి పండగ వచ్చింది. ఊరంతా గ్రామంలో వినాయకుడిని ప్రతిష్ఠించాలని నిర్ణయం తీసుకున్నారు. అనుకున్నట్లుగా విగ్రహం కోసం కళాకారులకు పుట్టినిల్లుగా పేరున్న నిర్మల్‌కు వచ్చారు. ఈ సమయంలో కర్ర గణపతిని కొనుగోలు చేసి గ్రామంలో ప్రతిష్ఠించి 11 రోజులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఇక ఆ సమయంలో అంటువ్యాధులు పూర్తిగా తగ్గిపోయాయి. కర్ర వినాయకుడిపై సమీపంలోనే ప్రవహించే వాగునీటిని చల్లి మళ్లీ ఏడాదికి వచ్చే చవితి రోజున ప్రతిష్ఠించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. అప్పటి నుంచి ఆ కర్ర వినాయకుడిని ప్రతిష్ఠిస్తూ వస్తున్నారు. 69 ఏళ్లుగా అదే విగ్రహానికి నెలకొల్పుతున్నారు. భక్తుల కోర్కెలు తీరుస్తున్న సత్యగణేశుడు కావడంతో భక్తులు అందజేసిన విరాళాలతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది.

విగ్రహాల తయారుదారుడు నిర్మల్ వాసి..

మన రాష్ట్ర సరిహద్దులోని పాలక్ గ్రామంలో, తానూరు మండలం భోసి గ్రామంలో కర్ర వినాయక విగ్రహాలను తయారుచేసింది నిర్మల్ కళాకారుడే. ఈ రెండు గ్రామాల్లో ప్రతిష్ఠించిన కర్ర వినాయక విగ్రహాల్లో ఒక్కోదాన్ని 21 రోజుల నియమ నిష్ఠలు పాటించి తయారు చేసినట్లు ఆయన మనుమడు పోలకొండ నర్సయ్య తెలిపారు. నియమ నిష్ఠలతో తయారుచేయడం వల్లే కోరిన కోర్కెలు తీరడం వల్ల సత్యగణేశునిగా పేరొచ్చిందని పేర్కొన్నారు. ఇప్పటికీ ఆ రెండు గ్రామాల ప్రజలు మా తాతను ఎన్నటికీ మర్చిపోలేరని చెప్పారు.

ప్రత్యేక ఏర్పాట్లు..

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాలజ్ గ్రామంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర ప్రాంతం నుంచి ప్రతి నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేస్తారు. ప్రత్యేకంగా బారీకేడ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. సత్య గణేషుడిని దర్శించుకున్న భక్తులకు ఉచిత అల్పాహారం అందిస్తున్నారు. భైంసా డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహారాష్ట్ర పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాంచంద్రరావు అన్నారు. ఆదివారం మందమర్రి ప్రాణహిత కాలనీలో తెరాస యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను సీఐ రాంచంద్రరావు, కేసీఆర్ దళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లాల క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. గెలుపోటమీలను ఒకే విధంగా స్వీకరించాలని సూచించారు. ఇలాంటి గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్న నాయకులను అభినందించారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన 21 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు బట్టు రాజ్‌కుమార్, మాధవరెడ్డి, బోగ సాంబయ్య, కొండల శ్రీనివాస్, వడల రమేష్, పెర్క రవి, లంబాడి రాజు. సందీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మందమర్రిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ రాంచంద్రరావు, క్రాంతి

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న భోసీ

తానూరు, న్యూస్‌టుడే: కర్ర వినాయకుడు కొలువుదీరిన మండలంలోని భోసీ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గణేష్ ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. గ్రామంలోని 20 మంది యువకులు గణపతి మాలధారణ చేపట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున 5 గంటలకు గ్రామస్థులు సామూహికంగా కాగడా హారతి చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడుపూటల హారతి కార్యక్రమంతో పాటు మధ్యాహ్న సమయంలో యాగం నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన పెద్దలు పురాణకథలను భక్తులకు వివరిస్తున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టి తీర్థ, ప్రసాదాలను అందిస్తున్నారు. లంబోదరుడికి ప్రత్యేక పూజలు, రాత్రి సమయాల్లో విద్యార్థులు చేపట్టే ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలతో గ్రామంలో పండగ వాతావరణం కనిపిస్తోంది. గ్రామంలో కొలువుదీరిన కర్ర వినాయకుడు సంతాన గణపతిగా ప్రసిద్ధి పొందాడని పలువురు భక్తులు తెలిపారు. గతేడాది సంతాన భాగ్యం కలగాలని కోరుకున్న 20 మంది జంటల్లో 15 మందికి ఆ సంతాన భాగ్యాన్ని కర్ర వినాయకుడు ప్రసాదించాడని గ్రామస్థులు తెలిపారు. మహారాష్ట్రలోని పాలజ్ కర్ర వినాయకుడిని దర్శించుకుని వచ్చే భక్తులకు అక్కడి నుంచి భోసీ గ్రామం కేవలం 20 కిలోమీటర్ల దూరంలోనే ఉండడంతో పాటు పాలజ్ వెళ్లేమార్గంలో భైంసా పట్టణం నుంచి భోసీ కేవలం 12 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఇక్కడి కర్ర వినాయకుడిని దర్శించుకునే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.



ఆలయంలో యాగం నిర్వహిస్తున్న భక్తులు

ఆర్టీసీని బలోపేతం చేయాలి

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు సంస్థలో జరుగుతున్న శ్రమదోపిడి అరికడుతూ, సేవలను విస్తరించడానికి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడానికి ఆదివారం సుందరయ్య భవన్‌లో జరిగిన ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ సర్వసభ్య సమావేశం తీర్మానం చేసింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ సంఘం రాష్ట్ర కేంద్ర కమిటీ కోషాధికారి ఏవీ రావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సంస్థ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. ప్రజల అవసరాలు తీరేలా బస్సుల సంఖ్యను పెంచి ప్రైవేటు అద్దె బస్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఉద్యోగవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఆర్టీసీని దూరం చేసే ఎంవీ చట్టం-2017ని రద్దు చేయాలని, డీజిల్ ధరలపై పన్నును ప్రభుత్వం తగ్గించాలన్నారు. గుర్తింపు సంఘం ఉదాసీన వైఖరి వల్ల కార్మికులపై పనిభారం పెరిగిపోయి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని విమర్శించారు. ఏప్రిల్ నుంచి వర్తింపచేయాల్సిన వేతన సవరణ ఇప్పటి వరకు చేయకపోవటం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీని బలోపేతం చేయడానికి ప్రజలు సూచనలు స్వీకరించడానికి సెప్టెంబర్ 1 నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. దీన్ని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రాంచందర్, నిర్మల్, భైంసా, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ డీపోల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివబాబు, భీంరావు, సత్యం, పొచ్చన్న, ఊషన్న, రమేష్, చందర్, ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కేంద్ర కమిటీ కోశాధికారి ఏవీరావు

సంస్కృతీ సంప్రదాయాలను ప్రోత్సహించాలి

తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్

బోథ్(సొనాల), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఆదివాసీ అస్థిత్వ మనుగడ కోసం సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్ అన్నారు. ఆదివారం సొనాల గ్రామంలో పార్ది రాయిసెంటర్ పరిధిలోని 46 గ్రామాల ఆదివాసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆదివాసీల సంప్రదాయలను ప్రతిబింబించేలా ప్రదర్శించే గుస్సాడీ సంబరాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా మంత్రులు జోగు రామన్న, ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యేలు ఇందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆశ్రమ, గురుకుల పాఠశాలల, కళాశాలలకు దసరా సెలవులకు బదులుగా ఆదివాసీలు అత్యంత పవిత్రంగా నెలరోజుల పాటు నిర్వహించే దీపావళి వేడుకలకు సెలవులను మంజూరు చేయాలన్నారు. సమావేశంలో పార్ది సార్‌మెడి తొడసం బండు, పట్నాపూర్ సార్‌మెడి ఆడెం భీంరావ్, వీటీడీఏ తొడసం లక్ష్మణ్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు జుగ్నక్ విశ్వనాథ్, నాయకులు ఆత్రం శంకర్, సర్పంచి సోయం బాపురావ్, రాయిసిడం ఇస్రు, కుమ్రం మోతీరాం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్

TENTH Mathematics

ప్రతిభ

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}y - 2$

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number = $\frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

⇒ First number = $\frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 = $\frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square = $\frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle = $\frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 – 4

= 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్

ప్రతిభ



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
   ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
   సి) మోహ్‌సిన్ రజా డి) బుక్కల్ నవాబ్
2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
   ఎ) చైనా బి) అమెరికా
   సి) రష్యా డి) ఉత్తర కొరియా
3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
   ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
   సి) ఉత్తరాఖండ్ డి) అసోం
4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
   ఎ) లిబియా బి) సిరియా
   సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా
5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
   ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
   సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్
6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
   ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
   సి) తెలంగాణ డి) కర్ణాటక
7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
   ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
   సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్
8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
   ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
   సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
   ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
   సి) హైదరాబాద్ డి) బెంగళూరు
10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
   ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
   సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26
11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
   ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
   సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి
12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
   ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
   సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25
13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
   ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
   సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు
14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
   ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
   సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ
15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
   ఎ) 161 బి) 171 సి) 181 డి) 191
16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
   ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
   సి) నేపాల్ డి) శ్రీలంక
17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
   ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
   సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు
18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
   ఎ) 192.9 బిలియన్ డాలర్లు
   బి) 292.9 బిలియన్ డాలర్లు
   సి) 392.9 బిలియన్ డాలర్లు
   డి) 492.9 బిలియన్ డాలర్లు
19. కింది అంశాల్లో సరైంది ఏది?
   1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
   2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
   3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
   4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
   ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ
20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
   ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
   సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్
21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
   ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
   సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్




- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
   1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
   2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
   3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
   4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
   ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ
23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
   1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
   2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
   3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
   4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
   ఎ) 1, 2 బి) 1, 2, 3
   సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- ★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1 ______



2 ______

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?


a


b


c


ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!

కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.



మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.



గ్రాఫిక్: **పార్థు**

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!

టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: **ఒకే ప్రశ్న:** 5.62 గ్రాములు

చిలిపి ప్రశ్న: 'ముద్ర'

చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి

అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

వసతిగృహ భవనం మెట్లపై నుంచి పడి విద్యార్థినికి గాయాలు

చెన్నూరు, న్యూస్‌టుడే: చెన్నూరు పట్టణ సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జిమిడి ఆకాంక్ష అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడింది. వసతి గృహంలో మొదటి అంతస్తులో ఉన్న తన గదిలో నుంచి బయటకు వచ్చి మెట్లపై నుంచి కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిపోయింది. ఈ సంఘటనలో విద్యార్థిని తలకు, కాలికి, ముక్కుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు నిర్వహించారు. వైద్యుల సిఫారసు మేరకు మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి విద్యార్థినిని మంచిర్యాలకు తరలించారు.

ఉచిత శిక్షణ తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: అటవీశాఖ ఉద్యోగం కోసం నిర్వహించే పరీక్షకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేకవర్ధిని కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతులు 50 రోజుల పాటు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు చరవాణి సంఖ్య. 77948-53367, 77802-15772 సంప్రదించాలని సూచించారు.

సీపీఎస్ నిరసనకు తపస్ మద్దతు

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దుకై సెప్టెంబర్ 1న వివిధ సంఘాలు తలపెట్టిన నిరసన కార్యక్రమాలకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పోగుల భూమయ్య, బండి రమేష్‌లు తెలిపారు. సామూహిక సెలవుతో పాటు దీక్షలు, మహాధర్నా కార్యక్రమాల్లో తపస్ నాయకులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని వారు పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్. వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూంది, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO — **ఉదయం:** 06-00 జోనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ

ప్రస్తుతం పత్తి 50నుంచి 65రోజుల దశలో ఉంది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గులాబి రంగు పురుగు (రెక్కల పురుగు) ఉనికిని గమనించటం జరిగింది. ఈ పురుగు గత రెండు సంవత్సరాలుగా బీటీ పత్తినికూడా ఆశించి నష్టపరుస్తోంది. కాబట్టి ఈ పురుగు ఉధృతిని తెలుసుకొని సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి పురుగులను నివారించాల్సిన అవసరం ఉందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు.



పత్తిని ఆశించిన గులాబి రంగు పురుగులు

గులాబిరంగు పురుగు: తల్లి పురుగులు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మల పైన, పూమొగ్గల పైన, లేత కాయల పైన, రక్షక పత్రాల పైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడతాయి. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన కంటికి కనిపించని చిన్న లార్వాలు పూమొగ్గ లోనికి తొలుచుకపోయి లోపల పదార్థం తిని వాటిని గుడ్డిపూలుగా మార్చుతాయి. పురుగు కాయ లోనే ఉండి గింజలను తినటం ద్వారా దూది రంగు, నాణ్యత పూర్తిగా దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయ లోనే గడపటం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. ఈ పురుగు నష్టాన్ని గుర్తించటానికి పొలం లోని గుడ్డి పూలను, కాయలను తెరిచి లోపలి భాగాన్ని చూస్తే లోపల గులాబిరంగు గొంగళి పురుగును గమనించవచ్చు.

చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు: పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టలో వరుసగా మూడు రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు పడటం గమనించితే లేదా 10 శాతం గుడ్డిపూలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకుంటే పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చు. పురుగు నష్టపరిమితి స్థాయి దాటిన వెంటనే 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. అవసరమయితే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారీ చేయాలి. పంట కాలంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ మందులైన సైఫర్‌మెత్రిన్ 25 శాతం 1 మి.లీ లేదా లామ్డాసైహాలోత్రిన్ 5 శాతం 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రెండు మూడేళ్లకోసారి విధిగా పాటించాలి. తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పత్తి పంట దగ్గర్లో బెండ పంట లేకుండా చూసుకోవాలి. గట్ల మీద, చుట్టూ కలుపు మొక్కలు లేకుండా తీసెయ్యాలి. నీటి వసతి ఉన్నప్పటికీ పత్తిని ఏడు నెలలకు మించి సాగు పొడిగించ కూడదు. నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయటం ఉత్తమం. పత్తి మోళ్లను చేలో నిల్వ చేయకూడదు.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అపరాలలో పల్లాకు తెగులు

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షాభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుంది.



పల్లాకు తెగులు సోకిన పైరు

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలం లోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.



ఎల్లంపల్లి జలాశయంలోకి భారీగా చేరిన వరద నీరు

ఎల్లంపల్లిలోకి భారీగా చేరుతున్న వరద

గుడిపేట (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లాలో ఎగువప్రాంతంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అధికారులు కడెం జలాశయం ఒక గేటు ఎత్తివేసి గోదావరిలోకి నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి జలాశయంలోకి భారీగా వరద చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 20 టీఎంసీలు కాగా ఆదివారం సాయంత్రం నాటికి 13.86 టీఎంసీలకు చేరింది. జలాశయం పూర్తిస్థాయి ఎత్తు 148 మీ. కాగా ప్రస్తుతం జలాశయంలో 145.5 మీటర్లకు వరద చేరింది. జలాశయంలోకి పైనుంచి 9960 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుండగా జలాశయం నుంచి 242 క్యూసెక్కుల నీటిని ఎన్టీపీసీకి, 220 క్యూసెక్కుల నీటిని జీహెచ్ఎంసీకి పంపింగ్ చేస్తున్నట్లు జలాశయం అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 23న జలాశయంలో 11.86 క్యూసెక్కుల నీరు నిల్వ ఉండగా నాలుగురోజుల వ్యవధిలో రెండు టీఎంసీల నీరు వచ్చినట్లు తెలిపారు.



ఆదిలాబాద్ బస్టాండ్ ముందు ఆక్రమణలు తొలగించి చుట్టూరా ఏర్పాటు చేసిన కంచె



ప్రధాన రహదారి సమీపంలో కంచెలోపల మొలచిన పిచ్చిమొక్కలు

పూడుకుపోతున్న గుంతలు.. నాటని మొక్కలు!

జిల్లాకేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం మున్సిపల్ శాఖ, పోలీసుల సహకారంతో బస్టాండ్ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించారు. హరితహారంలో భాగంగా ఈ ప్రాంతంలో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వారు. ఆస్థలం తిరిగి ఆక్రమణలకు గురి కాకుండా చుట్టూరా కంచెను ఏర్పాటు చేసి మొక్కలు నాటేందుకు సిద్ధం చేశారు. అయినప్పటికీ నెలరోజులు గడుస్తున్నా ఈప్రాంతంలో మొక్కలు నాటకపోగా తవ్విన గుంతల్లో చెత్తాచెదారంతో పాటు వ్యాపారస్థుల వ్యర్థాలతో నిండిపోతున్నాయి. మరికొన్ని హరితహారం మొక్కలకు బదులు పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. పచ్చదనంతో కళకలలాడాల్సిన ప్రధానరోడ్డు ఇరువైపు ప్రాంతాలు కళావిహీనంగా దర్శనమిస్తున్న చితాలివీ.

- చిత్రాలు: ఈనాడు, ఆదిలాబాద్





పురపాలకశాఖ వారు మొక్కలు నాటేందుకు తవ్విన గుంతల్లో చెత్తాచెదారంతో పూడుకుపోయిన దృశ్యం



బస్టాండ్ దిగువప్రాంతంలో విరిగిన బోర్డులు, చెత్తాచెదారం

దళితుల సంక్షేమం కోసం పాటుపడుతున్నాం

మంత్రి జోగురామన్న

శాంతినగర్, న్యూస్‌టుడే: భారతరత్న డా. బి. ఆర్. అంబేడ్కర్, అన్నాభావుసాఠే వంటి మహోన్నతుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని కాంక్షించి పనిచేస్తోందని మంత్రి జోగురామన్న అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో నిర్వహించిన అన్నాభావుసాఠే 97వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అన్నాభావుసాఠే, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో నడుస్తున్న తెలంగాణ ప్రభుత్వం దళితులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా పాలన చేస్తోందన్నారు. దళితులు పంటపొలాలను సాగుచేసుకునేలా మూడెకరాల భూమిని అందించడంలో మన జిల్లా ముందుండటం సంతోషకరమన్నారు. పరిశ్రమలు పెట్టాలనుకునే దళితులకు బ్యాంకు ద్వారా రుణాలు అందిస్తామన్నారు. స్థలాలు లేని వారికి ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. మాంగ్ కులస్తుల కోరిక మేరకు ముఖ్యమంత్రికి విన్నవించి ట్యాంక్‌బండ్‌పై అన్నాభావుసాఠే విగ్రహం ఏర్పాటు చేయించేందుకు, వచ్చే ఏడాదికల్లా జయంతి వేడుకల్ని అధికారికంగా నిర్వహించేందుకు కృషిచేస్తానన్నారు. ఎమ్మెల్యే నిధులు అందించి జిల్లాకేంద్రంలో అన్నాభావుసాఠే భవన నిర్మాణానికి తోడ్పాటునందిస్తానన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ వంశీతిలక్, మాంగ్ కుల సంఘ నాయకులు మాట్లాడుతూ పేదప్రజలకు కడుపునిండా బోజనం లభించినపుడే స్వాతంత్ర్యం సిద్ధించినట్లు భావించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పేదప్రజల జీవితాల్లో వెలుగునింపేలా పథకాలు ప్రవేశపెట్టి అందిస్తుండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రంగినేని మనీష, ఐసీడీఎస్ నిర్వాహకురాలు కస్తాల ప్రేమల, గ్రంథాలయ ఛైర్మన్ రౌతు మనోహర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అరె రాజన్న, మావల సర్పంచి ఉష్కం రఘుపతి, సామాజిక కార్యకర్త బండారి దేవన్న, హైదరాబాద్ నుంచి వచ్చిన నాయకులు శ్రీనివాస్, చీలీ జనార్ధన్, త్రిమూర్తి, సాంబశివరావు, జిల్లా నాయకులు నాందేవ్ కాంబ్లే, గణేష్ మెకానె, రవి వాఘ్మారే, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జోగురామన్న

దళిత సంఘాల ఆధ్వర్యంలో

అన్నాభావుసాఠే జయంతి వేడుకల సందర్భంగా ఆ సంఘం జిల్లా పట్టణ కమిటీ, మాతాంగ్, దళిత సంఘాల నాయకులు జిల్లాకేంద్రంలో అన్నాభావుసాఠే కూడలిలో ఆయన చిత్రపటం వద్ద పూజలు నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలేసి జోహార్లు సమర్పించారు. దళితులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ్నుంచి బ్యాండుమేళాలతో ఊరేగింపుగా టీఎన్జీఓ భవనానికి చేరుకున్నారు.



పూజలు నిర్వహిస్తున్న భావసార్ క్షత్రియ కుటుంబాలు

ఘనంగా కాళభైరవ ఉత్సవం

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: కాళభైరవ ఉత్సవాన్ని ఆదివారం స్థానిక బత్తీస్‌గడ్ సమీపంలోని కాళభైరవ ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భావసార్ క్షత్రియ సమాజ్‌కు చెందిన వివిధ కుటుంబాలు ఇందులో పాల్గొన్నాయి. కాళభైరవునికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 1969 సంవత్సరంలో ఈ ఆలయం నిర్మితమైనట్లు పేర్కొన్నారు. శ్రావణమాసం ముగిసిన తర్వాత వినాయకచవితి పర్వదినం అనంతరం మూడవరోజున ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇందులో సంఘ గౌరవాధ్యక్షుడు డి.శ్రీనివాస్, అధ్యక్షుడు పెండేకర్ సురేశ్, నాయకులు ముథోల్కర్ రమేశ్, అంబేకర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కవి సమ్మేళనం

గేయాలపనతో ఆకట్టుకున్న కవి రాంకిషన్

ఏసీసీ, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం అలరించింది. స్థానిక సరస్వతి శిశుమందిర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కవి, గాయకుడు గొల్లపల్లి రాంకిషన్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'నా గీత ప్రస్థానం'పై ప్రసంగించారు. తాను రచించిన గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు. ఎన్నో గీతాలు, కథలు, పురాణాలు, గేయాలు నేర్చుకున్నానని గుర్తుచేశారు. గేయాలను ఆకట్టుకునే విధంగా పాడుతూ ఆహుతులను అలరించారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు ముత్యబోయిన మలయశ్రీ, ప్రధాన కార్యదర్శి దండనాయకుల వామన్‌రావు, కొమ్మెర భాస్కర్‌రావు, దాసరి శ్రీనాథ్‌గౌడ్, తుమ్మల మల్లారెడ్డి, బండవరం రంగనాథస్వామి, తోట సదానందం, రూపాచారి, అల్లాడి శ్రీనివాస్, సుజాత, వసంత, సుబ్బాయమ్మ, మహేందర్, భూపతి సంతోష్, ప్రభాకర్‌రాజు, సంతోష్, మల్లేశం, శ్రీనివాస్, బొల్లవరం జగన్మోహన్‌రావు, పిస్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కవి సమ్మేళనంలో ప్రసంగిస్తున్న కవి, గాయకుడు రాంకిషన్